విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 15 అక్టోబరు 2025 8 పేజీలు

నీటి సరఫరాలో అలసత్వం వహిస్తే

క్రిమినల్ చర్యలు

కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నీటి సరఫరా వ్యవస్థలో నిర్లక్ష్యం వహించే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. జిల్లాలో తాగునీటి వసతులు, సరఫరాపై కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా, వైద్య ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖలతో మంగళవారం కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా, పర్యవేక్షణలో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. వివిధ దశలలో నిర్దేశిత సమయంలో చేపట్టాల్సిన పరీక్షలు నిర్వహించకపోయినా, పైప్ లైన్లు నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా ప్రజా ఆరోగ్యం పట్ల తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. అధికారులు, సిబ్బంది తమ దీర్ఘకాలిక అనుభవంతో ప్రజలకు మిగతా 2లో..

పరిపాలనా దక్షకుడు టీవీ

-నగర పాలక సంస్థ పురోగతికి విశేషమైన సేవలు

-13వ వర్ధంతి కార్యక్రమంలో అక్కినేని వనజ

విశాలాంధ్ర-విజయవాడ: నగర ప్రథమ మేయర్ తొలితరం కమ్యూనిస్టు నాయకుడు టి.వెంకటేశ్వరరావు (టివి) పరిపాలన దక్షకుడని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ అన్నారు. పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం టివి 13వ వర్ధంతి కార్యక్రమం దాసరిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ 1916 గుంటూరు జిల్లా చమళ్ళపూడి గ్రామంలో సామాన్య రైతు కుటుంబములో జన్మించిన టి.వి గుంటూరు ఏసి కళాశాలలో విద్యని అభ్యసించే సమయంలోనే వామపక్ష భావజాలముతో ఆనాటి స్వతంత్ర ఉద్యమంలో ఎంతో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. 1940 నుంచి విజయవాడ కేంద్రంగా ఉద్యమ రాజకీయాలు నడిపి మూడు ఏళ్లు రాజమండ్రి, కడలూరులలో జైలు జీవితం అనుభవించారని, 26 ఏళ్ల సుదీర్ఘ కాలం విశాలాంధ్ర జనరల్ మేనేజర్‌గా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో కృషిచేశారని అన్నారు. 1981 విజయవాడ నగరపాలక సంస్థగా ఏర్పడిన తరువాత జరిగిన మొట్టమొదటి ఎన్నికలో వామపక్షాలు అధికారం చేపట్టిన తొలి రెండు సంత్సరాలు మేయర్‌గా పని చేసి నగర సమగ్ర అభివృద్ధిలో తనదైన చెరగాని ముద్ర వేశారని అన్నారు. ముఖ్యముగా మౌలిక వసతుల కల్పన, నగర పాలక సంస్థకు ఆదాయ వనరుల సముపార్జనలో తనదైన దార్శనిక దృష్టితో అయన చూపిన పరిపాలన దక్షత నేటి పాలకులకు దీక్షుచిలాంటిదన్నారు. స్థానిక సంస్థల నిధులు, విధుల కోసం, స్థానిక ప్రజాప్రతినిధుల హక్కుల కోసం మిగతా 2లో..

జీఎస్టీతో నిర్మాణ రంగానికి, భవన నిర్మాణ కార్మికులకు మేలు

మంత్రి వాసంశెట్టి సుభాష్

విశాలాంధ్ర-అవనిగడ్డ: జీఎస్టీ తగ్గింపుతో కూటమి ప్రభుత్వం నిర్మాణ రంగానికి, భవన నిర్మాణ కార్మికులకు మేలు చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. మంగళవారం అవనిగడ్డ రెవిన్యూ హాలులో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని తగ్గించుకుని నిర్మాణ వ్యయాన్ని తగ్గించే చారిత్రక నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. సిమెంట్‌పై 10%, వెదురు ఫ్లోరింగ్‌పై 7%, మార్బుల్, గ్రానైట్, ఇసుక, ఇటుకలపై 7% జీఎస్టీ తగ్గించడంతో నిర్మాణదారులకు, వినియోగదారులకు పెద్ద మేలు కలిగిందన్నారు. ఉదాహరణకు 1000 చదరపు అడుగుల గృహ నిర్మాణం వ్యయం రూ.30 లక్షలు అయితే, జీఎస్టీ తగ్గింపుతో రూ.1.37 లక్షల వరకు పొదుపు అవుతుందని వివరించారు. వైసీపీ పాలనలో మిగతా 2లో..

పెట్టుబడిదారుల కోసం పనిచేస్తున్న కేంద్రం

విశాలాంధ్ర-మంగళగిరి : కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనబెట్టి పెట్టుబడిదారుల కోసం మాత్రమే పనిచేస్తోందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య విమర్శించారు. మంగళవారం మంగళగిరి వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సీపీఐ కార్యాలయంలో సీపీఐ 10వ వార్డు శాఖ సమావేశం మిగతా 2లో..

3 నుంచి సమ్మెలోకి మున్సిపల్ కార్మికులు-2

పోలీసుల అదుపులో ఉన్న యువకుడు ఆత్మహత్యాయత్నం-2

గుంటూరులో ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్-5

ఓట్ల చోరీపై సంతకాల సేకరణ-5

సైబర్‌నేరాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు-8

వసతి గృహ విద్యార్థులు కంటిపాపలు

వారిని సొంత పిల్లల కంటే బాగా చూసుకోవాలి : కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర -విజయవాడ: పేద కుటుంబాల తల్లిదండ్రులు ఎక్కడెక్కడినుంచో ఎన్నో ఆశలతో తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని వసతిగృహాలకు పంపుతారని.. ఈ చిన్నారులను మన సొంత పిల్లలకంటే బాగా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వసతిగృహ సంక్షేమ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ గుణదలలోని ప్రభుత్వ బీసీ మిగతా 2లో..

రెచ్చిపోతున్న రౌడీషీటర్లు!

- వరుస దాడులు, దోపిడీల చెలరేగిపోతున్న రౌడీమూకలు
- కొరవడిన పోలీసుల నిఘా..?
- వారానికి ఒకసారి కౌన్సెలింగ్‌లకే పరిమితం
- అందువల్లే నిర్భయంగా నేరాలకు పాల్పడుతున్న రౌడీమూకలు
- భయాందోళనలకు గురవుతున్న విజయవాడ వాసులు

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్: నగరంలో కొద్దిరోజులుగా రౌడీషీటర్లు రెచ్చిపోతున్నారు. మద్యం, గంజాయి మత్తులో జనంపై మారణాయుధాలతో దాడులకు పాల్పడుతున్నారు. దొంగతనాలు, దోపిడీలతో చెలరేగిపోతున్నారు. కొందరు గంజాయి వంటివి విక్రయిస్తూ యువతను దురలవాట్లకు బానిసలుగా మారుస్తున్నారు. ముఖ్యంగా అజిత్‌సింగ్‌నగర్, మాచవరం పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు వరుస దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

వరుస దాడులు... చోరీలు...

- ఈ నెల 3వ తేదీన అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళా రౌడీషీటర్, ఆమె ఇద్దరు కుమారులు కలిసి మద్యం మత్తులో ఓ వ్యక్తిపై దాడి చేశారు. బాధితుడికి తీవ్ర గాయాలయ్యాయి.
- ఈ నెల 10వ తేదీన అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్ అయిన శివనాగ మహేష్ తనకు నమస్కారం చేయలేదని ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్‌పై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు.
- మాచవరం పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్ అయిన మాదిరి వరుణ్‌కుమార్ ఉత్తరాంధ్రలోని ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి తెచ్చి విక్రయిస్తూ ఆగస్టు 10వ తేదీన దొరికాడు. అతని నుంచి 20 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.
- మాచవరం పోలీస్ స్టేషన్‌లోనే మరో రౌడీషీటర్ అయిన మాగంటి హేమంత్‌కుమార్ ఆగస్టు 20వ తేదీన ఓ ఇంటి తాళం పగలగొట్టి బంగారు, వెండి వస్తువులు చోరీ చేశాడు.
- మరోవైపు ఓ మహిళ విషయమై విజయవాడకు చెందిన రౌడీషీటర్ మిగతా 2లో..

(మొదటి పేజీ తరువాయి)

పరిపాలనాదక్షకుడు టీవీ

గళమెత్తి ఢిల్లీ స్థాయిలో పోరాటాలు చేసి స్థానిక సంస్థల పరిరక్షణకు కృషి చేసిన పరిపాలన దక్షకుడు అని పేర్కొన్నారు. అలాగే ఆయన సమర్థతకు 1995 లో మేయరు పదవికి జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో మరల ఆయను మేయరు పదవి వరించింది. నేటి నగర నిర్మాణంలో అయన టివి చెరగని ముద్ర వేసి మేయరు పదవికే టివి తీసుకు వచ్చారని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు అని అన్నారు. జి. కోటేశ్వరావు మాట్లాడుతూ నిజాయితీ, నిబద్ధత నేటి తరానికి టివి ఆదర్శము అని అయన స్ఫూర్తితో భవిష్యత్తులో విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు పూర్వవైభవాన్ని తీసుకొని రావడానికి కంకణబద్ధులై ఉండాలని నగర సమితి తరపున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు వై.చెంచయ్య, రైతు సంఘం నాయకులు కె.వి.ప్రసాద్, నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, కె.వి.భాస్కరరావు, తాడి పైడయ్య, పంచదార్ల దుర్గంబ, అప్పురబోతు రాము, కొట్టు రమణరావు, సంగుల పేరయ్య, కార్యవర్గసభ్యులు డి.వి. రమణబాబు, తూనం వీరయ్య, ఒర్సు భారతి, సింగరాజు సాంబశివరావు, బుద్దే రాజా, ఎస్.కె. నజీర్, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కె.ఆర్.అంజనేయులు, యువజన విద్యార్థి నాయకులు కంచర్ల భార్గవ్, లంకె సాయి, ఎం.సాయి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు చీర్ల రామస్వామి, బెవర శ్రీనివాసరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గూడేల జనార్దన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.సింహాచలం, ఇస్కఫ్ నాయకులు మోహమ్మద్ అజమ్, తుపాకుల ప్రతాప్, నగర నాయకులు వి.పి నాగేశ్వరరావు, కంచర్ల నాగేశ్వరరావు, కొండేటి శ్రీనివాస్, పడాల కనకారావు, రాచకుల శ్రీనివాస్, ఆర్.మైఖేల్, తుపాకుల నాగేశ్వరరావు, కరోతి వెంకటేశ్వరావు, మురుగేషన్ రాము, పగిడికత్తుల రాము, పూసర్ల లక్ష్మణ, పద్ద సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీతో నిర్మాణ రంగానికి, భవన నిర్మాణ కార్మికులకు మేలు

ఇసుక బంగారమై కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని విమర్శించిన మంత్రి, కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ద్వారా నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చిందని చెప్పారు. జీఎస్టీ తగ్గింపుతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తక్కువ ఖర్చుతో గృహ నిర్మాణం చేయగలుగుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ప్రజల కలలను సాకారం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, జాయింట్ కలెక్టర్ నవీన్ కుమార్, జీఎస్టీ ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ జీ. కల్పన, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, జనసేన ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మెండు లక్ష్మణరావు (చంటి), డీసీ వైస్ చైర్మన్లు పరిశే చలపతిరావు, బచ్చు రఘునాథ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ ఎస్సీ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారుల కోసం పనిచేస్తున్న కేంద్రం

జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడిదారీ వ్యవస్థలకు దాసోహం అనేలా విధానాలు అవలంబిస్తోందని అన్నారు. కార్మిక హక్కులను హరించేలా కార్మిక చట్టాలను మార్చడం ప్రజా వ్యతిరేక విధానమేనని ఆయన అన్నారు. సీపీఐ వందేళ్ల వేడుకల సందర్భంగా ప్రతి శాఖలో అరుణ పతాకం ఎగురవేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి శాఖలోనూ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పు చేసి పెట్టుబడిదారులకు కార్మికులు దాసోహం అనేలా చట్టాలను అమలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ పదో వార్డు శాఖ కార్యదర్శి బాపనపల్లి శ్రీనివాసరావు, పట్టణ మాజీ కార్యదర్శి పత్తేవరపు వెంకట్ శివప్రసాద్, బాపనపల్లి వెంకటేశ్వర్రావు, సిహెచ్ భాస్కర్, బాపనపల్లి అంజిబాబు, కె.అంజిబాబు, బాపనపల్లి కోటేశ్వరరావు, బాపనపల్లి సాంబశివరావు, గుర్రం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న రౌడీషీటర్లు!

శ్రీధర్‌బాబు విశాఖపట్నం వెళ్లి హత్యకు గురయ్యాడు.

నేరస్తులపై కొరవడిన నిఘా...

విజయవాడ నగరంలో రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, పాత నేరస్తులపై నిఘా కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో రౌడీషీటర్లు, పాత నేరస్తుల కార్యకలాపాలపై పూర్తి నిఘా పెట్టేవారు. పోలీసులు రోజూ అర్ధరాత్రి వారి ఇళ్లకు వెళ్లి ఉన్నారా.. లేరా.. అని నిర్ధారించుకునేవారు. కానీ కొంతకాలంగా అటువంటి చర్యలను నిలిపివేశారు. కేవలం ప్రతి ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చి పంపిస్తున్నారు. అది కూడా కొన్ని స్టేషన్లలో మొక్కుబడి తంతుగా మారింది. సంతకాలు తీసుకుని పంపిస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అందువల్లే రౌడీషీటర్లు ఇష్టానుసారం తిరుగుతూ రెచ్చిపోతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా నగరంలోని నేరస్తులపై పటిష్ట నిఘా పెట్టి నేరాలను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

3 నుంచి సమ్మెలోకి మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కమిషనర్‌కి సమ్మె నోటీస్ అందజేత

విశాలాంధ్ర-మచిలీపట్నం : మున్సిపల్ కార్మికులు నవంబరు 3వ తేది నుంచి సమ్మెలోకి వెళ్తున్న సందర్భంగా నగర కమిషనర్ సిహెచ్ వివి పాపిరాజుకి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రంలోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్, నగర పంచాయితీలలో రెండేళ్లుగా మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు తిరిగి ఔట్‌సోర్సింగ్ విధానంలో పనుల కల్పించడంలో జరుగుతున్న జాప్యాన్ని, పర్మినెంట్ కార్మికులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న తదితర బకాయిలను విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం 12వ పి.ఆర్.సి.ని ప్రకటించి ఐఆర్ 30 శాతం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికుల ప్రస్తుతం ఉన్న బ్యాంకు ఖాతాల నుండి యాక్సిస్ బ్యాంకులలోకి మళ్ళించుకోవాలని కమిషనర్ల ఒత్తిడి నుండి ఆపాలని, 7-12-2023న నాటి ప్రభుత్వంలో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో భాగంగా వర్క్ ఆఫ్ నేచర్ బట్టి ప్రస్తుతం పనిచేస్తున్న ఇంజినీరింగ్ ఆఫీస్ సిబ్బంది స్కూల్ స్వీపర్స్ వంటి వారికి వేతనాలు పెంచి చెల్లింపులు జరపాలని కోరుతూ పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 21,22 ప్రకారం సంక్రమించబడిన హక్కు మేరకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) 2025 నవంబర్ 3 నుండి మున్సిపల్ సమ్మెను చేపడుతున్నట్లు సమ్మె నోటీసు ఇచ్చారు. రెండు సంవత్సరాలుగా విధుల్లో మరణించిన రిటైర్డ్ అయినటువంటి కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఔట్‌సోర్సింగ్ విధానంలో విధుల్లోకి తీసుకోవాలి, 12వ పి ఆర్ సి ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి మధ్యంతర భృతి 30 శాతం ఇవ్వాలి. 2011 నుంచి జనగణన జరగనందున అలాగే ప్రాంతాల విస్తీర్ణం పెరిగినందున ఆయా మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయితీలలో పెరిగిన జనాభా కనుగుణంగా కార్మికుల నిష్పత్తిని పెంచాలి. డైలీ వేస్ కార్మికులకు అవుట్ సోర్సింగ్ లోకి తీసుకోవాలి. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ కు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అందజేశారు. ఏఐటీయూసీ నాయకులు మోదుమూడి రామారావు, ఒడుగు చైతన్యకుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యర్రం శెట్టి ఈశ్వరరావు, కర్నాటి అర్జున్ రావు, సంఘం రెడ్డి కోటేశ్వరరావు, బోయిన గోపి, యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, నజీర్ హుస్సేన్ తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

నీటి సరఫరాలో అలసత్వం వహిస్తే క్రిమినల్ చర్యలు

మంచి జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక మీదట ఎక్కడా ఎటువంటి సంఘటనలు రాకూడదని స్పష్టం చేశారు. తాగునీటి నమూనాలు సేకరించి నప్పుడు ఎక్కడ నుంచి సేకరించింది స్పష్టంగా వివరాలు పొందుపరచాలన్నారు. తాగునీటి నమూనాల సేకరణ, వాటి పరీక్షలు, ఫలితాలు, ఇతర నివేదికలు నిర్దేశిత కాలంలో చేయాలని ఆదేశించారు. వాటికి ఎస్ఓపీ ఉంటే వాటిని పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ఏటువంటి సంఘటనలు ఎక్కడా జరగరాదని, అందుకు ప్రతి రోజు అన్ని అంశాలను ముందుగానే పర్యవేక్షణ చేసుకోవాలని అన్నారు. అనుకోని విధంగా ఒక సంఘటన జరిగితే తక్షణ స్పందన, నివారణపై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పారిశుధ్యం ఎక్కడా లోపం లేకుండా చూడాలని ఆమె ఆదేశించారు. ప్రజా ఆరోగ్య శాఖ పర్యవేక్షక ఇంజనీర్ డి.శ్రీనివాస్ గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి తమ విభాగాల్లో చేపడుతున్న నీటి నమూనాల సేకరణ, పరీక్షలు తదితర అంశాలను వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ సంచాలకులు శోభారాణి మాట్లాడుతూ గత ఏడాది తెనాలి మండలం కొలకలూరి గ్రామం ఎస్.సి కాలానికి నేరుగా నీటి పథకంకు ఎక్కించిన నీటిని సరఫరా చేయడం జరిగిందని, నీటి పథకం పాచిపట్టి ఉండటం వలన సంఘటన జరిగిందని వివరించారు. నిర్దేశిత సమయంలో మార్గదర్శకాలకు అనుగుణంగా పర్యవేక్షణలో లోపాలు నివారించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆర్.ఓ నీటి సరఫరాలోనూ లోపాలు నివారించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.విజయ లక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు యు.చెన్నయ్య, బిసి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మయూరి, దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకులు డి.దుర్గా భాయి, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులు కంటిపాపలు

కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులతో కలిసి అల్పాహారం చేశారు. విద్యార్థులతో ముచ్చటించి ఏర్పాట్లతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందా లేదో అడిగి తెలుసుకున్నారు. మొత్తం 165 మంది ఉన్న హాస్టల్‌లో తాగునీటి సరఫరా పాయింట్ వద్ద నీటిని పరీక్షించి చూశారు. గదులతో పాటు ప్రాంగణంలో పారిశుద్ధ్యం తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటోందని.. ఇందుకు సంబంధించి ఒక్కో వసతి గృహానికీ ఒక జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక అధికారులు వారానికి రెండుసార్లు వసతిగృహాలను సందర్శించి భోజనం, పారిశుద్ధ్యం, తాగునీరు ఇలా ప్రతిఒక్క అంశాన్నీ పరిశీలించి ఆన్‌లైన్లో నివేదికలు సమర్పిస్తారన్నారు. ప్రతిరోజు తాగునీటికి క్లోరిన్ టెస్ట్‌తో పాటు ప్రతివారం నైట్రేట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు ఆహార భద్రత అధికారులు కూడా వసతిగృహాలను సందర్శించి నమూనాలను పరీక్షించనున్నట్లు వెల్లడించారు. పిల్లల ఆరోగ్యభద్రతకు భరోసా కల్పిస్తూ సేవలందించేందుకు వైద్య బృందాలు కూడా పనిచేస్తున్నట్లు తెలిపారు. వసతి గృహాల్లో చదువుకొని స్థిరపడిన వారితో మోటివేషన్ తరగతులు నిర్వహించాలని, కెరీర్ గైడెన్స్‌పైనా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

పొనగంటి సీతారామయ్య కుటుంబానికి జల్లి విల్సన్ పరామర్శ

విశాలాంధ్ర-గన్నవరం : పొనగంటి సీతారామయ్య కుటుంబాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు జల్లి విల్సన్ పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ సీతారామయ్య తల్లి రాజేశ్వరమ్మ ఆదివారం మృతి చెందగా మంగళవారం గన్నవరం పామర్తినగర్‌లోని వారి నివాసంలో సీతారామయ్య, శివను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు. తొలుత రాజేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, సహాయ కార్యదర్శి చాగంటిపాటి వెంకటేశ్వరరావు, మాజీ కార్యదర్శి కొండా వీరస్వామి, తిరివిది సుబ్బారావు, ఏసోబ్, రంగారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కత్తితో మహిళను బెదిరించి.. బంగారు గొలుసు అపహరణ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో షాపు షట్టర్ మూసి వేసి మహిళను కత్తితో బెదిరించి బంగారు గొలుసును దుండగుడు అపహరించాడు. ఈ ఘటన విజయవాడ మాచవరం పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. చుట్టుగుంటకు చెందిన సత్యవతి(55) తన ఇంటి కింద శానిటరి షాపు నిర్వహిస్తున్నారు. మంగళవారం సాయంత్రం గుర్తుతెలియని దుండగుడు షాప్‌లో ప్రవేశించి షట్టర్ దించేసాడు. ఆమె మెడ పై కత్తి పెట్టి మెడలో ఉన్న సుమారు 7 కాసుల బంగారు గొలుసును అపహరించాడు. వెళ్తేటప్పుడు షట్టర్ వేసి పారిపోయాడు. మహిళ కేకలు వేసుకుంటూ బయటకు వచ్చేసరికి పరారయ్యాడు. బాధితురాలు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలాన్ని మాచవరం సీఐ చేరుకొని నేరం జరిగిన తీరును పరిశీలించారు. స్థానికంగా ఉండే సీసీ కెమేరాలను పరిశీలించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల అదుపులో ఉన్న యువకుడు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - విజయవాడ (క్రైమ్) : విజయవాడ వాంబే కాలనీ ఏ బ్లాక్ లో నున్న గ్రామీణ పోలీసులు గంజాయి కేసులో పాత నేరస్థుడు మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకొని ఇంటికి తీసుకు వచ్చిన క్రమంలో బాలుడు ఇంటి పై నుండి దూకి తీవ్రగాయాల పాలైన సంఘటన కలకలం రేపింది. వాంబే కాలనీలోనే ఏ బ్లాక్ లో నివాసం ఉంటున్న మైనర్ బాలుడు గంజాయి అమ్ముతున్నాడని కోణంలో నున్న గ్రామీణ పోలీసులు అదుపులో తీసుకున్నారు. బాలుడుండే తన ఇంటికి తీసుకువచ్చి గంజాయి వెతికే క్రమంలో పోలీసుల వద్ద నుండి తప్పించుకొని 4 వ అంతస్తు మీద నుండి బాలుడు కిందకు దూకాడు. ఈ క్రమంలో అతని తీవ్ర గాయాలు పాలవుగా ఆసుపత్రి తరలించారు.

నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో బోధించండి

విశాలాంధ్ర-గుడివాడ : అంకితభావం నిబద్ధతలతో బోధించాలని నూతన ఉపాధ్యాయులని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు డి.చంద్రశేఖర్ కోరారు. మంగళవారం స్థానిక ఎకెటిపి బాలికోన్నత పాఠశాలలో నూతనంగా ఉపాధ్యాయులుగా నిమితులైన వారిని ఎస్టియు అధ్వర్యంలో అభినందించారు. డీఎస్సీ 2025లో భాగంగా గుడివాడ పురపాలక సంఘ వివిధ పాఠశాలల్లో నియమించబడిన 31 మంది ఉపాధ్యాయులను ఎస్టీయు పట్టణ శాఖ సభ్యులతో కలిసి ఎస్టియు కృష్ణాజిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్ అభినందించారు. అయన మాట్లాడుతూ విద్యారంగ శ్రేయోభివృద్ధికి, విద్యార్థుల అభ్యసన అభివృద్ధికి నూతన ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వి.ఎన్.డి.ప్రసాద్, ఐ.అరవింద్, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జె డేనియల్, మోహన్‌రావు, పరసా శ్రీను, ఏ.ఎస్.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ టీడీపీ నేత మృతి

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఏ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన సీనియర్ తెదేపా నాయకులు తాతా వెంకటేశ్వరరావు మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. వెంకటేశ్వరరావు మృతి వార్త తెలుసుకున్న టీడీపీ మండల అధ్యక్షులు భరోతు పిక్లా నాయక్ మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టిబాబు అలవాల రమేష్‌రెడ్డి, బి బీమా, పిట్టా చైతన్య కంభం పాడు పీఏసీఎస్ చైర్మన్ సిహెచ్‌కృష్ణ, పిన్నమనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైళ్లల్లో చోరీలు చేస్తున్న నిందుతుడి అరెస్ట్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైలులో ప్రయాణికుల నుండి బంగారు వస్తువులు చోరీలు చేస్తున్న ఒక పాత నేరస్తుడను అరెస్ట్ చేసి దాదాపు రూ.3.68 లక్షలు బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నామని ప్రభుత్వ రైల్వే ఇన్‌స్పెక్టర్ (జి.ఆర్.పి) జెవి.రమణ, ఆర్‌పిఎఫ్ సిఐ ఫతే అలీ బెగ్ తెలిపారు. మంగళ వారం ఆయన తెలిపిన వివరాలు ప్రకారం గుంటూరు జిల్లా చెబ్రోలు మండలంకు చెందిన ములుపూరి ఫణింద్రరెడ్డి (36) రైళ్ళల్లో ప్రయాణికుల నుండి బంగారు వస్తువులు చోరీలు చేయటమే వృత్తిగా ఎంచుకున్నా డన్నారు. ఈ ఏడాది ప్రయాణికులు తమ వస్తువులు పోయినట్లు ఫిర్యాదు చేశారన్నారు. పాత రికార్డులను పరిశీలించగా అనుమానితుడుగా పాత ఫణింద్రరెడ్డిని గుర్తించామన్నారు. అనుమానితులు కాళేశ్వరరావు మార్కెట్ శివాలయం వద్ద అనుమానస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకు న్నామన్నారు. అతని నుండి రెండు కేసులకు సంబంధించిన 64 గ్రాముల బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్నాం అన్నారు. వాటి విలువ సుమారు రూ 3.68 లక్షలు ఉంటుందన్నారు.

వైసీపీ దొంగే దొంగ అని అరుస్తున్నట్లుంది

విశాలాంధ్ర-చల్లపల్లి : నకిలీ మద్యం విషయంలో వైసీపీ దొంగే దొంగ అని అరుసు బిన్నట్లుగా ఉందని టీడీపీ సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు విమర్శించారు. మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, అవినీతి.. అరాచకం.. నకిలీ మద్యంకు బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ పాలన అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాతే నకిలీ మద్యం పుట్టిందని ప్రజలందరికీ తెలుసన్నారు. నకిలీ మద్యం కేసులో విస్తుపోయే నిజాలు బయటకువస్తుం డటంతో కూటమి ప్రభుత్వంపై బురదచల్లేందుకు ప్రణాళికలు రూపొందించి ఎక్సైజ్ కార్యా యాల ఎదుట ధర్నాలు చేయటం సిగ్గుచేటన్నారు. నిజాలు మాట్లాడటం, బాధ్యతగా మెసలుకోవటం వైసీపీ అధినేత, ఆ పార్టీ నేతలు నేర్చుకోవాలని హితవు పలికారు. సమావేశంలో తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, మేకావారిపాలెం సొసైటీ చైర్పర్సన్ గుత్తికొండ వంశీకృష్ణలు ఉన్నారు.

కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట : మంత్రి వాసంశెట్టి

విశాలాంధ్ర-అవనిగడ్డ : కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తోందని జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి శుభాష్ అన్నారు. మంగళవారం అవనిగడ్డ ఆర్యవైశ్య కళ్యాణమండపంలో అవనిగడ్డ నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యకర్తల సర్వసభ్య సమావేశం జరిగింది. నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ సమావేశానికి తరలిరాగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్ పార్టీ కార్య కర్తలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా కార్యకర్తలు పార్టీ పదవుల విషయంలో తమకు తగిన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేయగా, పార్టీ కోసం పనిచేసిన ఏ ఒక్కరిని పార్టీ మర్చిపోదని కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా నారా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు. మంత్రిత్వశాఖ పనుల ఒత్తిడితో అవనిగడ్డ నియోజకవర్గానికి ఎక్కువగా రాలేకపోయానని, ఇకపై కార్యకర్తలకు అందు బాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ అవనిగడ్డ నియోజవర్గంలో పార్టీ అత్యంత పటిష్టంగా ఉందని, ఇక్కడ పార్టీ ఎమ్మెల్యే లేకపోవడం ఇన్చార్జి లేకపోవడంతో కార్యకర్తలు కొంత అసంతృప్తిగా ఉన్న మాట వాస్తవమేనని, త్వరలో పార్టీ అధినాయకత్వం ఈ సమస్యను పరిష్కరిస్తుందని అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో కొందరు అధికారులు నేటికీ వైసీపీ జమానాలో వ్యవహరిం చినట్లుగానే వ్యవహరిస్తున్నారని, ఇకపై ఇలాంటివి సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన టిడిపి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అలుపెరుగని నేత టీవీ

-ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, డైరెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బాలల హక్కుల - మానవ హక్కుల పరిరక్షణలో వీధి బాలలు, ఆపదలో ఉన్న బాలల రక్షణ సంరక్షణకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు, విజయవాడ నగర ప్రథమ మేయర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన టి.వెంకటేశ్వరరావు (టి.వి) అని ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ డైరెక్టర్ బి.ఎస్. కోటేశ్వరరావు కొనియాడారు. మంగళవారం హనుమాన్‌పేటలోని ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, టి.వి.భవన్‌లో విజయవాడ నగర ప్రథమ మేయర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన టి.వెంకటేశ్వరావు 13వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ టి. వి.మంచి మార్గదర్శి అని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ శాఖలను స్వచ్ఛంద సంస్థలను ఒక తాటిపైకి తెచ్చిన ఘనత టి.వి.దని కొనియాడారు. ఆయన కుమారులైన టి.రమేష్, టి.సురేష్ తండ్రి ఆశయాల సాధనకై కృషి చేస్తూ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని వారిని అభినందించారు. ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు,రాష్ట్ర కోశాధి కారి ఆర్.పిచ్చయ్య మాట్లాడుతూ టి.వి విజయవాడ నగరపాలక సంస్థలో ఎంతో దూర దృష్టితో విజయవాడ నగరాన్ని అభివృద్ధి పరుస్తూ ప్రజలందరి మనసులో ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నా రని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత -రైల్వే ఛార్జిమెన్ పెద్ది వెంకటేశ్వరరావు,ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కో-ఆర్డినేటర్ అరవ. రమేష్, నగర పాలక సంస్థ విశ్రాంత రెవిన్యూ ఇన్స్పెక్టర్ పెద్ది. రామకృష్ణ మోహనరావు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం బాలలకు పండ్లు అందించారు.

అత్యాధునిక హంగులతో ప్రభుత్వ ఆసుపత్రి : ఎంపీ

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని ప్రభుత్వ వైద్యశాలను మరింత అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ గవర్నమెంట్ ప్రభుత్వ హాస్పిటల్ లో హాస్పిటల్ అభివృద్ధిపై సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ హాస్పటల్‌లో మేము ఊహించిన దానికన్నా ఎక్కువ అభివృద్ధి డాక్టర్లు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో చేయలేని ఆపరేషన్స్ ప్రభుత్వ హాస్పిటల్లో చేసి విజయవంతం చేస్తున్నారని తెలిపారు. కలెక్టర్, ఎంపీ సానుకూలంగా స్పందించి త్వరలో మెరుగైన వైద్యసేవలకు కావాల్సిన అత్యాధునిక పరికరాలను అందిస్తామని ప్రకటించారని తెలిపారు. ఈ సమావేశంలో ప్రవేశపెట్టిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదములు తెలిపారు.

జీఎస్టీ తగ్గింపు పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర -పమిడిముక్కల: వస్తువులు కొనుగోలు చేసే సమయంలో తగ్గింపు ధరలు వర్తిస్తున్నాయా ? లేదా అనే విషయం ప్రజలంతా సరిచూసుకోవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి వాసింశెట్టి సుభాష్ అన్నారు.వీరంకిలాకు లో జీఎస్టీ తగ్గింపు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ తగ్గింపు పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎమ్మెల్యే వర్ల కుమార రాజా మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు తో సాధారణ కుటుంబాలలో గణనీయమైన ఉపశమనం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.రామలింగేశ్వర రావు మొవ్వ ఎ ఎమ్ సి చైర్మన్ దోనేపూడి శివ రామయ్య రాజులపాటి శ్రీనివాసరావు కె.బాబ్జి ఎల్.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో ఔట్ ఫాల్ డ్రెయిన్ పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పర్యాటనలో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం అజిత్‌సింగ్ నగర్ రైల్వే ట్రాక్ రోడ్, జెఎన్ఎన్‌యుఆర్ఎం ఇళ్లు, ఎక్స్ఎల్ ప్లాంట్, వాంబే కాలనీ, డీన్స్ ల్యాండ్ రోడ్, ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ, ఔట్ ఫాల్ డ్రెయిన్లను పరిశీలించారు. అజిత్‌సింగ్ నగర్ రైల్వే ట్రాక్ రోడ్డు వద్ద ఉన్న ఔట్ ఫాల్ డ్రెయిన్‌ను స్వయంగా డ్రోన్ ద్వారా డ్రెయిన్ ప్రవాహాన్ని, అందులో ఉండే వ్యర్థాలను గమనించి, డ్రెయిన్ ప్రవాహంలో ఎలాంటి అడ్డంకులు ఉండరాదని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. జేఎన్ఎన్‌యుఆర్ ఎమ్ ఇళ్ల వద్ద పారిశుధ్య నిర్వహణను పరిశీలించి, అక్కడున్న చెట్లు వ్యర్థాలను, పెరిగిపోయిన తీగలను తొలగించి, ఆరోగ్యకరమైన వాతావరణం ఉట్టిపడేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇన్‌చార్జ్ పర్యవేక్షణ ఇంజనీర్ శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై బిల్డర్స్‌కు అవగాహన

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు వీఎంసీ ప్రధాన కార్యాలయంలో నగరంలోని బిల్డర్లతో సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్‌పై పట్టణ ప్రణాళిక అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వీఎంసీ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీలో పన్నుల స్లాబ్‌ను తగ్గించిన శుభ సందర్భంగా ఇక బిల్డర్లకు కూడా ప్రత్యేకమైన సేవింగ్స్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్‌బాబు, బిల్డర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహనతోనే అగ్నిప్రమాదాలు నివారణ

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో అగ్ని ప్రమాదాల నివా రణలో భాగంగా మంగళవారం స్థానిక బందర్ రోడ్‌లోని సీఎం ఆర్ షాపింగ్ మాల్, పుష్ప హోటల్ వద్ద ఉన్న అభయ హాస్పిటల్‌ను వీఎంసీ అగ్నిమాపక సిబ్బంది ఆకస్మిక తనిఖీ చేశారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసు కోవాల్సిన ముందస్తు నివారణ చర్యలు, అగ్ని ప్రమాద నివారణ పరికరాలను ఉపయోగించే విధానం, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ఎలాంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్ ఎక్కడెక్కడ అమర్చాలి, కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు, విజయవాడ, కొత్తపేట, జండా చెట్టు సెంటర్, డోర్.నెం. 11-10-37/ఎ కాపురస్తులు, **టంగుటూరి సీతారామయ్య గారి కుమారుడు టంగుటూరి వెంకట నాగమనోజ్ గారి** సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు విజయవాడ, భవానీపురం కాపురస్తులు అయిన **దాసరి కృష్ణ బాపూజి గారి కుమారుడు దాసరి నాగ వెంకట శ్రీనివాసరావు గారి** వద్ద నుండి క్రయం పొందు నిమిత్తము **ది. 29-09-2025**న **విక్రయ ఖరారు ఎగ్రిమెంటు**ను వ్రాయించుకొనియున్నారు. కావున, ఈ క్రింది షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల **10 రోజులలోపు** ఈ క్రింది అడ్రస్సుకు లిఖితపూర్వకముగా తెలియజేయకోరుచున్నారు. ఈ గడువు దాటిన పిదప వచ్చు అభ్యంతరములు నా క్లయింటును ఏ విధముగా బైండు చేయజాలవు.

షెడ్యూలు : ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏరియాలో చేరిన విజయవాడ, భవనీపురం గ్రామం తాలూకు రీ సర్వే నెం. 81, మున్సిపల్ వార్డు నెం. 31బి, దర్మిలా మున్సిపల్ వార్డు నెం. 21, ప్రస్తుత మున్సిపల్ వార్డు నెం. 27, **పాత అసెస్మెంటు నెం. 31259జి/43, దర్మిలా అసెస్మెంటు నెం. 93519,** ప్రస్తుతం **న్యూ అసెస్మెంటు నెం. 1073040702,** డోర్.నెం. 76-11-13/1 రు దాఖలా ఆస్తికి హద్దులు.

తూర్పు : పచ్చువ పాపయ్య గారి ఆస్తి, **దక్షిణం :** ప్లాటు నెం. 23రు దాఖలా పెరుమాళ్ల రమేష్ కుమార్ గారి ఆస్తి., **పడమర :** చామల వెంకట నారాయణ గారి ఆస్తి కొంతవరకు మరియు చ.గ. 31ర్లు దారి స్థలము కొంతవరకు. **ఉత్తరము :** ప్లాటు నెం. 25రు దాఖలా అక్తర్ సుల్తానా బేగం గారి ఆస్తి. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 138.0లు మరియు చ.గ. 31లు దారి స్థలము వెరశి చ.గ. 169లు స్థిరాస్తి స్థలమున్నూ అందలి గ్రౌండ్ ఫ్లోరుగా గల ఆర్.సి.సి. మేడ భవంతి కట్టడములున్నూ మరియు సెకండ్ ఫ్లోర్ ఏ.సి.సి. రేకుల షెడ్డు యింటి కట్టడములతో సహాయున్నూ మరియు దారి స్థలముతో సహాయున్నూ, వెరశి సదరాస్తిపై యావత్తు యీజుమెంటు హక్కులతో సహాయున్నూ.

సామా తరుణ్ సాయి, న్యాయవాది
డోర్.నెం. 5-7-11, చిట్టినగర్, విజయవాడ-1
సెల్ : 81433 14335

బాణసంచా విక్రయదారులు తస్మాత్ జాగ్రత్త

నిబంధనలు ఉల్లంఘిస్తే షాప్ సీజ్, లైసెన్స్ రద్దే..
గూడౌన్ లను పరిశీలించిన. కలెక్టర్ జి.లక్ష్మీశ.

విశాలాంధ్ర-విజయవాడ: బాణసంచా అమ్మకందారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిల్వలు, అమ్మకాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడం షాప్ సీజ్, లైసెన్స్ రద్దుకు వెనకాడబోమని కలెక్టర్ డా .జి.లక్ష్మీశ హెచ్చరించారు. దీపావళి పండుగ నేపథ్యంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళ వారం నగరంలోని భవానిపురం ఐరన్‌యార్డ్‌లోని బాణసంచా గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు పెద్దఎత్తున కొనుగోలు చేస్తారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బాణసంచా విక్రయదారులు అక్రమ నిల్వలు చేయడం, అనుమతులు లేకుండా విక్రయించే అవ కాశం ఉంటుందన్నారు. అటువంటి వారిని గుర్తించేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, అగ్నిమాపక, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేసి అక్రమ నిల్వలు అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. అమ్మకందారులు ప్రభుత్వం నుండి తప్పనిసరిగా లైసెన్స్ పొందాల్సి ఉంటుందని అధికారులు గుర్తించిన మైదానాలలో మాత్రమే బాణసంచా దుకాణాల ఏర్పాటుకు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణ ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు, గ్రామీణ ప్రాంతాలలో సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ నుంచి ముందుగానే అనుమతికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో జింఖానా మైదానంలో బాణసంచా విక్రయాలు నిర్వహించిన సందర్భం లో భద్రతాపరమైన లోపాలతో అగ్నిప్రమాదం సంభవించిన ఘటనను దృష్టిలో పెట్టుకుని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందుగానే పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు. బాణసంచా విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేయడం, అగ్నినిరోధక పరికరాలను ఏర్పాటు చేయాలని అగ్ని మాపక అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. విద్యుత్ అధికారులు షార్ట్ సర్క్యూట్ వంటి సంఘటనలకు తావులేకుండా ముందుగానే తనిఖీలను చేసి అమ్మకందారులు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణానికి దుకాణానికి మధ్య 3 మీ. దూరం ఉండేవిధంగా చూడటంతో పాటు దుకాణాలు ఎదురెదురుగా ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెసిడెన్షియల్ ఏరియాకు కనీసం 50 మీ. దూరంలో మాత్రమే దుకాణాలకు అనుమతి వ్వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. మైదానంలో 50కి మించి దుకాణాలకు అనుమతించబోమ న్నారు. ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విక్రయదారులకు సూచించారు.

గ్రామాల్లో జనసేన జెండా ఎగురవేద్దాం : ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర-పమిడిముక్కల: గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీ ని బలోపేతం చేసి గ్రామాల్లో జనసేన పార్టీ జెండా ఎగురవేయాలని మచిలీపట్నం యం.పి.బాలశౌరి అన్నారు.ముళ్ళపూడి సర్పంచ్ పక్కాల అంజిబాబు వైసిపి పార్టీ నుంచి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకు న్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు ఎంపీ వి. బాలశౌరి అంజిబాబుకి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంజిబాబుతో 200 మంది కార్యకర్తలు వైఎస్ఆర్ పార్టీ నుంచి జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి స్వాగతం పలికారు. యంపి బాలశౌరి మాట్లాడుతూ పామర్రు నియోజకవర్గం లో కొన్ని రహదారులు పూర్తి చేయాలని కనుమూరు సంధ్య ఆక్వా పరిశ్రమ నుంచి ముళ్ళపూడి-ఐనపూడి (బాదవ)రహదారి కి మా నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ సుమన్ తాడిశెట్టి నరేష్ ఎస్.కిరణ్ సిటిజన్ ఫోర్స్ సంస్థ చైర్మన్ రమేష్‌బాబు పలువురు జనసేన నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిబ్బందే డివిజన్‌కు గర్వకారణం : డీఆర్ఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్ వ్యాప్తంగా తమ సిబ్బంది స్వచ్ఛత పఖ్వాడ పేరుతో నిర్వ హించిన స్వచ్ఛతా హీ సేవలో అత్యుత్తమ పనితీరు ప్రదర్శించి పేరుప్రఖ్యాతలు తీసుకు వచ్చారని అటువంటి వారిలో కొంతమందిని గుర్తించి అవార్డులు, ప్రశంసా పత్రాలు అందించటం అభినందనీయమని డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియ తెలిపారు. మంగళవారం డివిజనల్ కార్యాల యంలోని డిఆర్ఎం కాన్ఫరెన్స్ హాల్‌లో డివిజన్ అంతటా పరిశుభ్రతను కాపాడుకోవ డం, అవగాహనను పెంపొందించడంలో చేసిన వారికి ప్రశంసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ఎం మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ, స్వచ్ఛతా పఖ్వాడా-2025 సందర్భంగా స్టేషన్లు, కాలనీలు, కార్యాలయాలలో నిరం తర పరిశుభ్రతను నిర్ధారించడానికి తమ సాధారణ విధులకు మించి కృషి చేసిన వారిని ప్రశంసించారు. అత్యుత్తమ పనితీరు కనబరిచిన నామినేటెడ్ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఏడిఆర్ఎం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) పి.ఇ.ఎడ్విన్, బ్రాంచ్ అధికారులు,వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్య, పర్యావరణ పరిరక్షణ ముఖ్యం

విశాలాంధ్ర, విస్సన్నపేట : విద్య, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క విద్యార్థికీ ముఖ్యం కావాలని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ వివిపిఎస్.ఆంజనేయులు అన్నారు. మండలంలోని నరసాపురం గ్రామంలో క్లబ్ సేవాయజ్ఞం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, అనంతరం విద్యార్థులకు కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తున్న హెచ్ఎం శోభాలత, వ్యాయామోపాధ్యాయుడు ఎం.రమేష్ ను అభినందించారు. క్లబ్ అధ్యక్షురాలు రాయల అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో కార్యదర్శి జగన్మోహనరెడ్డి, జిల్లా వైస్ గవర్నర్లు ఎన్‌వివిఎస్ ప్రసాద్, సిహెచ్.శ్రీనివాసరెడ్డి, పీఎంజేఎఫ్ సభ్యులు యర్రంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా సభ్యులు ఎ.కోటిరెడ్డి, సభ్యులు ఎన్.నర్సిరెడ్డి, కంచర్ల ముత్యప్రసాద్, గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, డా.ఎన్‌టి.వెంకటేశ్వరరావు, డా.వీర్ల కిరణ్, బి.రవిమోహన్, వెంకటేశ్వర్‌రెడ్డి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

శలపాటి ప్రసాద్‌కు టీడీపీ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-పెదన : పెదన మండల టీడీపీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు శల పాటి ప్రసాద్ ని పెదన పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం కొంకెపూడి ఆయన నివాస గృహంలో పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్ లో శస్త్ర చికిత్స పొందిన ప్రసాద్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, కమ్మగంటి వెంకటేశ్వరరావు, పరసా జితేంద్ర, తదితరులు ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీలను తక్షణమే భర్తీ చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర ప్రభుత్వం విధించిన మార్గదర్శ కాలకు అనుగుణంగా సంఘం ఎన్నికలు నిర్వహించి, రాష్ట్రం లోని 13 జిల్లాలలో కార్యవర్గా లను సైతం ఏర్పాటు చేసుకుంటున్న తమ సంఘాన్ని చీల్చేందుకు జరుగుతున్న కుట్రలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ అడ్డుకుంటుందని సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్.రాధమ్మ అన్నారు. మంగళవారం గాంధీనగర్‌లోని ఎన్జీవో హోంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతేడాది అక్టోబర్‌లో చట్టబద్ధంగా ఎన్నికలు జరుపుకొని ప్రభుత్వం నియమించిన ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ద్వారా ఏర్పడిన తమ విజ్ఞప్తిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షురాళ్లు పి.లత, వి.పి. చంద్రసాయి, జి. శాంతిభవాని, కొత్తపల్లి మంజేష్, పి.శాంతకుమారి, సంయుక్త కార్యదర్శులు ఎం.దయావతమ్మ, వై. పద్మజ, డి.వరలక్ష్మి, జె. జ్యోతి, కార్యనిర్వాహక కార్యదర్శి పి జాన్సన్ రాణి, కోశాధికారి గంగాభవాని,తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-గంపలగూడెం : వికాస్ తరం గణి, చిన్న అవుట పల్లిపిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నాడు స్థానిక వర్తక సంఘం ఆవరణలో ఉచిత వైద్య కంటి శిబిరం నిర్వహించారు. డాక్టర్ విజయ దుర్గ ,డాక్టర్ నమ్రత లు మొత్తం 120 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. దీనితోపాటు బీపీ షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరమైన పది మందిని చిన్న వట్టిపల్లి అవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలకు ఆపరేషన్ నిమిత్తం తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ అరవపల్లి రాఘవ, వైద్య సిబ్బంది, వికాస తరంగిణి ఆరోగ్య కార్యదర్శి వనమా. సత్యవాణిఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలోవికాస్ తరంగిణి అధ్యక్షురాలు సముద్రాల. జ్యోతి, వెచ్చ. సుధారాణి, కొల్లా. సత్యవతి, వనమా. పద్మావతి, సిహెచ్. నాగలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడి అంగనవాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు జరిగాయని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మండల సూపర్వైజర్ జి. అరుణకుమారి మంగళవారం తెలి పారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు, చిన్నారులు, తల్లులకు ప్రభుత్వం అందించే పోషక విలువలు కలిగిన ఆహార వస్తువులను పంపిణీ చేశారని అన్నారు.

రూ.12.48 లక్షల రికవరీ చేయాలి

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహిం చిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల 17వ విడత సామాజిక తనిఖీ సోషల్ ఆడిట్ ద్వారా 21 గ్రామ పంచాయతీలలో రికవరీకి రూ.12.48 లక్షలు డ్వామా పిడి ఎన్వి శివప్రసాద్ యాదవ్ ఆదేశించినట్లు ఏపీవో దేవానంద్ రాజు తెలిపారు. జరిమానా రూ. 1.25 లక్షలు, రూ.11 లక్షలు మరలా విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొవ్వ మండలం పెదముత్తేవిలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌కు సస్పెన్షన్ వేటుపడింది. ఫీల్డ్ అసిస్టెంట్ వి సీతారామదాసు పక్షవాతంతో ఆసుపత్రి లో మూడు నెలలు చికిత్సలు చేయించుకుం టున్న తరుణంలో ఆ రోగి చిందా వెంకటరాజు పనులకు వచ్చినట్లు మస్టర్ వేయటం, చనిపోయిన కంచర్ల వెంకటేశ్వరరావు, దాసరి మురళిఇద్దరిజాబు కార్డు దారులకు కూడా పనులకు వచ్చినట్లు హాజరు వేయటం, అంగన్వాడీ హెల్పర్.గండ్రపు దేవ కుమారి, వెలుగు బుక్ కీపర్ మండా దివ్యభారతిలను పనులకు తీసుకోవడం వంటి ఘటనలు వెలుగు చూడటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్వామా పీడీ ఎన్ వి ఎన్.వి.శివప్రసాద్ యాదవ్ అతనిని సస్పెండ్ చేస్తూ నిధులను తిరిగి రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎస్ ఎస్ ఏ ఏ టి అడిషనల్ డైరెక్టర్ ఏపీ శాట్ అడిషనల్ డైరెక్టర్. ఎన్.రామారావు, అంబుడ్స్‌మెన్. దయాల సుహాసిని, జే విమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రేపు రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గన్నవరం : ఈ నెల 15న గన్నవరం బుధవారం రోడ్డులోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు తెలిపారు. బుధవారం ఉదయం10.30 నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహిస్తామని అన్నారు. విజయవాడ వైద్యులు మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు, కృష్ణ సాయి దంతవైద్యశాల డాక్టర్స్ .టెస్టులు నిర్వహిస్తారు. రిటైర్డ్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా జనసురక్ష శాచురేషన్ క్యాంపు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కామర్స్ శాఖ సారథ్యంలో జనసురక్ష శాచురేషన్ క్యాంపు ఘనంగా నిర్వహించారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం పేరు మీద ఆర్బిఐ నిబంధనల ప్రకారం భీమా పథకాలని కౌన్సిలర్ శ్రీకాంత్ సవివరంగా తెలిపారు. ప్రధానమంత్రి బీమా యోజనకు సంబంధించిన అనేక విషయాలను ఈ కౌన్సిలర్ విద్యార్థులు ముందు ఉంచారు. సురక్షకు సంబంధించినటువంటి పథకాలు, నిబంధనలు తెలిపారు. సదస్సుకు వైస్ ప్రిన్సిపాల్ బండి దేవ జయరాజు అధ్యక్షత వహించగా, కామర్స్ శాఖాధిపతి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఆర్. హిమలీని దేవి, అధ్యాపకులు జ్యోత్స్న ,యం.రామారావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.బి ఆనంద కుమార్, కంప్యూటర్ శాఖ అధిపతి డాక్టర్ కె సత్యరాజేష్, చలం ప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సహకార సంఘ సాయం

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఏ కొండూరు మండలంలోని ఏ కొండూరు తండా గ్రామానికి చెందిన భూక్య గోపయ్య వరి పొలానికి నీరు పెట్టడానికి చెరువు తూము తీస్తూ ఉండగా ప్రమాదవశాస్తూ కాలుజారి అందులో పడిపోయి మృతి చెందిన విషయం తెలిసిందే అయితే మృతి చెందిన గోపయ్య ఏ కొండూరు సహకార సంఘ సభ్యుడు కావడంతో సహకార సంఘం తరపున గోపయ్య కుటుంబ సభ్యులకు రూ 10 వేల రూపాయలు సహకార సంఘం ద్వారా పిఎసిఎస్ చైర్మన్ ఎమ్ హరిబాబు కోఆపరేటివ్ సీఈవో నరసింహారావు మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భరోతు పిక్ల నాయక్ అలవాల రమేష్ రెడ్డి బీమా రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

దివ్యాంగులకు వరం... రోటరీ మంగళకరము

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కాలేజీలోని మురుగుడు హనుమంతరావు కళా ప్రాంగణంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళకరము అనే పేరుతో ఈ నెల 14 నుంచి 17 వరకు జరిగే నాలుగో విడత దివ్యాంగులకు కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభిం చారు. ముఖ్యఅతిథిగా రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్వీ రాంప్రసాద్ హాజరై కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు రోటరీ క్లబ్ మంగళగిరి అధ్యక్షులు ప్రగడ రాజశేఖర్ అధ్యక్షత వహించారు. సభను ఉద్దేశించి డిస్ట్రిక్ట్ గవర్నర్ రాంప్రసాద్ మాట్లాడారు. మంగళగిరి రోటరీ మంగళకరము అనే నినాదంతో నాలుగు విడతలుగా సుమారు 900 మంది చేతులు లేని దివ్యాంగులకు కృత్రిమ చేతులు పంపిణీ చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు ఒక సెంటర్ ఏర్పాటు చేసే విధంగా రోటరీ కార్యాచరణ రూపొం దించుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని రోటరీలు మంగళగిరి రోటరీని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలలో ముందుకు వెళ్లాల న్నారు. రోటరీ డీజీఈ ఉదయ్ సుధీర్ ఫిలాని మాట్లాడుతూ రోటరీ చేపట్టే ప్రాజెక్టులు సమాజా నికి, ఆయా ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళ గిరి అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా చేతులు లేని దివ్యాంగులకు జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్న అత్యాధునిక కృత్రిమ చేతులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్నే రత్న ప్రభాకర్, డీవీ నరసింహం, నన్నపనేని నాగేశ్వరరావు, ఈ.పూర్ణచంద్, పారేపల్లి నిరంజన్ గుప్తా, కేవీఎస్ ప్రకాశరావు, ఇసునూరి అనిల్ చక్ర వర్తి, గాజుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-దుగ్గిరాల: పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త నుంచి సంపద కేంద్రాన్ని మంగళ వారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ బి.అర్జున్ రావు పరిశీలించారు. మొత్తం ప్లాస్టిక్ వేస్ట్ రీసైకిల్ ప్రాజెక్టును రూ.16 లక్షలతో నిర్మాణం చేసేందుకు అధికారులు కలిసి వసతులను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. పొడి చెత్త, తడి చెత్త సేకరించిన అంబాసిడర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.నారాయణస్వామి, కమిషనర్ పంచాయతీ కార్యాలయ డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వరరావు, డిఎల్ పీఓ స్వరూప రాణి, ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, డీఈఈ సతీష్, ఎల్లబ్ల్యూఎం కన్సల్టెంట్ మురళి, సర్పంచ్ బాణావత్ ఖుషీభాయ్, పంచాయతీ కార్యదర్శి కె.వివేకానంద, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

విశాలాంధ్ర-తెనాలి : 33వ వార్డులో మంగళవారం మెయిన్‌డ్రైవ్/ స్పెషల్ శానిటేషన్ వర్క్ పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున రోడ్లపై వ్యర్థాలు లేకుండా చూడాలని, మురుగు కాలువలలో నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ముప్పా ఏసుబాబు, మున్సిపల్ సిబ్బంది, వార్డు కౌన్సిలర్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు ఉద్యోగులు సస్పెన్షన్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసి నకిలీ ఉద్యోగ నియామక పత్రం అందించిన రికార్డ్ అసిస్టెంట్ ఎస్.నాగేశ్వరరావుని, ప్రజా ఫిర్యాదులు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శి వై.త్యాగరాజుని విధుల నుండి సస్పెండ్ చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగేశ్వరరావు కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, విజయవాడకు చెందిన జడ సుందరరావు అనే వ్యక్తి నుండి రూ.4.40 లక్షలు తీసుకొని, నకిలీ ఉద్యోగ నియామక పత్రం సృష్టించడం జరిగిందన్నారు. సుందరరావు నేరుగా కమిషనర్ కి ఫిర్యాదు చేయగా, డిప్యూటీ కమిషనర్ చేసిన విచారణలో ఎస్.నాగేశ్వర రావు కమిషనర్ సంతకం ఫోర్జరీ, నగదు తీసుకొని నకిలీ ఉద్యోగ నియామక పత్రం అందించినట్లు నిర్ధారణ జరిగిందన్నారు. విచారణ నివేదిక మేరకు నాగేశ్వరరావుని తక్షణం విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నామని తెలిపారు. ఏపిసిఎంఎంఎస్ లో పారిశుధ్య సమస్యలపై 45 వార్డ్ సచివాలయం పరిధిలోని ప్రజలు చేసిన ఫిర్యాదు పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో శానిటేషన్ సెక్రెటరి వై.త్యాగరాజుని విధుల నుండి సస్పెండ్ చేశామని తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన విజయవాడ సిటీ, అజిత్ నగర్, న్యూ రాజీవ్ నగర్, గవర్నమెంట్ హాస్టల్ రోడ్డు, డోర్.నెం.919 కాపురస్తురాలు దూదేకుల కమలమ్మ, W/o. ఖాశిం గారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నా క్లయింటు భర్త గారైన దూదుబేసుల ఖాశిం, S/o. పెద ఖాశిం గారు ది.28-01-2006న విక్రయ దస్తావేజు నెం. 1178/2006 జిల్లా రిజిస్ట్రారు విజయవాడ ద్వారా కొనుగోలుచేసి సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచూ ది.31-08-2010న మరణించి యున్నారు. ఇట్టి స్థితిలో నా క్లయింటు షెడ్యూలు ఆస్తిపై ఋణముకొరకు బ్యాంకుల నందు సంప్రదించిన సమయంలో నా క్లయింటు భర్తగారి పేరుతో గల పై తెలిపిన దస్తావేజు నందు నా క్లయింటు భర్తగారి పేరు దూదుబేసుల పెదఖాశిం అని మరియు నా క్లయింటు మామగారి పేరు దూదుబేసుల ఖాశిం అని తప్పుగా నమోదు కాబడి నదని వాస్తవంగా నాక్లయింటు భర్తగారి పేరు దూదుబేసుల ఖాశిం మరియు వారి మామ గారి పేరు దూదుబేసుల పెద ఖాశిం అని తెలుపుతూ సదరు దస్తావేజును సవరణ చేయుటకు నా క్లయింటు భర్తగారు జీవించిలేనందున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన తనఖాలు, తాకట్లు, కోర్టుజప్తులు, ఇతర క్లయిములు వగైరాలు ఉన్నయెడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజుల లోగా నాకు గాని, నాక్లయింటుకు గాని తెలియ చేయగలరు. గడువు లోగా ఎట్టి క్లయిములు రానియెడల షెడ్యూలు ఆస్తిపై గాని నా క్లయింటు యొక్క భర్తగారు, మామగారు పేర్లపై ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి నాక్లయింటు సంబంధిత బ్యాంకుల నందు ఋణం పొందు దురని, కడువరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని నా క్లయింటు హక్కులను గాని బైండు చేయజాలవు.

షెడ్యూలు : కృష్ణ డి., విజయవాడ సబ్.డి., న్యూ రాజీవ్ నగర్ కాలనీ, నవీన డోర్.నెం. 77-259-1, పాయకాపురం గ్రామ ఆర్.యస్. నెం.34(పి), 35 & 38 లో ప్లాట్ నెం.919 చ.గ. 40లు నివేశన స్థలమునకు హద్దులు. తూర్పు: ప్లాట్ నెం.932 హద్దు, దక్షిణం: ప్లాట్ నెం.920 హద్దు, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.110 హద్దు.

జి. శ్రీలక్ష్మీ, న్యాయవాది, వసంతరాయపురం, గుంటూరు, సెల్ : 9490756252

బొనబోయిన శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, ది గుంటూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు గుంటూరు పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజేత పబ్లిక్ స్కూల్ గ్రౌండ్‌లో జనసేన గుంటూరు జిల్లా కార్యదర్శి నక్కల వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఏటి అగ్రహారంలోని మున్సిపాలిటీ కార్మికులకు చీరలు, పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అందరి సమక్షంలో బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, విజేత పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీహరి, జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు మధులాల్, 29వ వార్డు జనసేన నాయకులు తాడికొండ కిషోర్, ఎర్రబోతుల శివ, 29 వార్డు టీడీపీ అధ్యక్షులు ఒర్సు శ్రీనివాసరావు.. 30వార్డు టీడీపీ అధ్యక్షులు కోరంగి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా నాయకులు శిఖా బాలు, సతీష్, కొప్పుల కిరణ్, నారదాసు రామచంద్ర ప్రసాద్, జిల్లా, నగర కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని బోనబోయిన శ్రీనివాస్ యాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

బీసీ హాస్టల్‌కు రైతు సంఘం నాయకుల సందర్శన

విశాలాంధ్ర-తాడికొండ : బీసీ బాలుర కాలేజీ హాస్టల్‌ని రైతు సంఘ నాయకులు మంగళవారం సందర్శించారు. హాస్టల్లో 50 మంది విద్యార్థులు ఉంటున్నారు. విద్యార్థులు వివిధ కాలేజీలలో విద్యను అభ్యసిస్తున్నారు. సరైన మరుగుదొడ్లు లేకపోవడాన్ని గుర్తించారు. కొందరికి నేటికీ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, కాస్మెటిక్ చార్జీలు అందలేదు. ఉడికి ఉడకని అన్నం, చాలీచాలని సాంబార్‌తో కాలం వెళ్లదీస్తున్నారు. వార్డెన్ అందుబాటులో లేరు. సంక్షేమ హాస్టళ్లకు మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడాలని రైతు సంఘం నాయకులు కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏ.మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి నవీన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్, చింతల భాస్కరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మంగళవారం 2వ వార్డుకి చెందిన శ్యామల శ్రీనివాస్ రెడ్డికి రూ.1,40,217, 8వ వార్డుకి చెందిన నల్లపుబాబు రూ.1,75,879 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 2వ వార్డు అధ్యక్షులు కోగంటి వెంకటేశ్వరరావు, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, కళ్ళం బాపిరెడ్డి, మేకా పుల్లారెడ్డి, మండవ గోపాలరావు, అద్దంకి మురళి, జి.నాగేశ్వరరావు, పి.శ్రీనివాశరావు, షేక్ నాగుల్ మీరా, రావుల శిరీషరెడ్డి, రామారావు, సంపత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కవి రాజు త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కార ప్రదాన సభ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, కవి, జర్నలిస్ట్ బి.విల్సన్, డాక్టర్ మూకిరి సుధ, వీసీకే పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కైలా జయసుధ తదితరులు

క్షవరశాలలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు

విశాలాంధ్ర-తెనాలి: రాష్ట్ర నాయి బ్రాహ్మణుల క్షవరశాలలకు 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు ఇస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇది అమలులోకి వచ్చిందని రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ కురగంటి రఘురామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మీ షాపు వద్దకు విద్యుత్‌శాఖ ఉద్యోగి వచ్చినప్పుడు మీటర్ నంబరు, వివరాలు చెప్పవలెనన్నారు. విద్యుత్ యూనిట్లు 200 మించి ఉంటే మొత్తం బిల్లు కట్టాలన్నారు. 200 యూనిట్లు లోపు వుంటేనే ఉచిత కరెంటు వర్తిస్తుందని చెప్పారు. అంతేకాదు ఈ నెలలో 200 పైగా విద్యుత్ బిల్లు వచ్చినా, తరువాత నెలలో తగ్గితే బిల్లు తీసేస్తారని తెలిపారు. ఈ ఉచిత కరెంటు కేవలం నాయిబ్రాహ్మణుల క్షవరశాలలకు మాత్రమే వర్తిస్తుందన్నారు.

ఓట్ల చోరీపై వడ్డేశ్వరంలో సంతకాల సేకరణ

విశాలాంధ్ర-తాడేపల్లి : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ ఆదేశాలతో ఓటర్ల జాబితా అవకతవకలపై మంగళవారం వడ్డేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఓట్ల చోరీపై కరపత్రాలు అందజేస్తూ సంతకాలు సేకరిం చారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడమేనని అన్నారు. గడిచిన చాలా కాలంగా రాహుల్ గాంధీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాల్పడిన ఓట్ల చోరీపై అలుపెరగని పోరాటం చేస్తున్నారని అన్నా రు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పు లు చేస్తూ మతపరమైన రాజకీయాలకు పాల్పడు తున్నదని విమర్శించారు. రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటంలో కేంద్ర ప్రభుత్వం, ఈసీ సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. బీజేపీ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తోందని మండిపడ్డారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రెమిడిశెట్టి హనుమంతరావు, షేక్ మున్ని, షేక్ సుభాని, దర్శనపు శామ్యూల్, కె.కృష్ణ చౌదరి, ఆర్ల వెంకటస్వామి, ఆదెమ్మ, సమర్పణ కుమార్, షేక్ ఇనుస్ బాబు, షేక్ జల్సా, షేక్ చాంద్ బాషా, నాగూర్, కాశీంషా, మస్తాన్ వలి, బాజీ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ చేయకుంటే సీజ్

ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ఉత్తర్వుల మేరకు అనధికార హోల్‌సేల్ కూరగాయల వ్యాపారాలు చేస్తున్న అనుమతి లేని అన్నపూర్ణ కాంప్లెక్స్ లోని వ్యాపారులు స్వచ్ఛందంగా బుధవారం ఉదయానికి ఖాళీ చేయాలని, లేకుంటే కోర్ట్ ఉత్తర్వుల మేరకు జీఎంసి అధికారులు సీజ్ చేస్తారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. కొల్లి శారద హోల్‌సేల్ మార్కెట్ లో మాత్రమే రైతులు తమ కూరగాయలను విక్రయించుకోవడానికి అనుమతులు ఉన్నాయని, జాతీయ రహదారి సర్వీస్ రహదారిలో, నిర్దేశిత అనుమతులు లేని అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో అనుమతులు లేవని స్పష్టం చేశారు.

విద్యార్థినికి లాప్ టాప్ అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆర్థిక సహకారంతో రూ.75 వేలు విలువ గల లాప్ టాప్‌ను మంగళవారం గుండిమెడకు చెందిన బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న సిద్దెల మానసకు అందచేశారు. ఈ సందర్భంగా తమకు అడిగిన వెంటనే లాప్ టాప్ సహాయం చేసినందుకు మంత్రి లోకేష్‌కి, కొమ్మారెడ్డి కిరణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్, మంగళగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ళ చిరంజీవి, టీడీపీ నాయకులు చిగురుపాటి సుబ్బారావు, గుండిమెడ రమేష్ బాబు, అనుమోలు వీరాంజనేయ ప్రసాద్, నామాతోటి రాంబాబు, సాంబశివరావు, గుండిమెడ పాములు, కిషోర్, సంతోష్, శ్యామ్, మందపాటి బాబూరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ విస్తృతంగా చేపట్టాలి: బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ మరియు రచ్చ బండ కార్యక్రమాల నిర్వహణపై వినుకొండ మాజీ శాసనసభ్యులు, ఆ పార్టీ పిఏసి మెంబర్ బొల్లా బ్రహ్మనాయుడు మంగళవారం నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో బొల్లా మాట్లాడుతూ. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వినుకొండ ప్రజల మద్దతు కూడగట్టడానికి సంతకాల సేకరణను విస్తృతంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రైవేటీకరణ పేద విద్యార్థులకు, సామాన్య ప్రజలకు, వైద్య విద్యను, వైద్య సేవలను దూరం చేస్తుందని అన్నారు. గ్రామంలో నాయ కులు సేకరించిన సంతకాలను వినుకొండ వైసీపీ కార్యాలయానికి పంపించి, వాటిని గవర్నర్‌కు సమర్పించడానికి సిద్ధం చేయాలన్నారు. రచ్చబండ నిర్వహణ ప్రతి గ్రామంలోని రచ్చబండ లేదా బహిరంగ ప్రదేశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించి, నియోజకవర్గ, మండలం, గ్రామాలలో ఫోటోలు తీసి వైసీపీ కార్యాలయానికి సోషల్ మీడియా ద్వారా పంపాలని బొల్లా పిలుపునిచ్చారు.

పాఠశాలలకు ఫర్నిచర్ బహూకరణ

విశాలాంధ్ర-వినుకొండ: పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, పర్యావరణం కోసం మొక్కలు నాటడం, ప్రజల సంపూర్ణ ఆరోగ్య కోసం శిబిరాలు నిర్వహణ వంటి కార్యక్రమాలకు రోటరీ క్లబ్ ప్రాధాన్యత ఇస్తుందని, నాగేంద్రుడు మాష్టారు వంటి దాతల సహకారంతో వాటిని నెరవేర్చడంలో కొంత పురోగతి సాధిస్తున్నామని రోటరీ క్లబ్ వినుకొండ అధ్యక్షులు యేరువ వెంకటనారాయణ అన్నారు. పట్టణంలోని హనుమాన్ నగర్ ప్రాథమిక పాఠశాలకు అవసరమైన బీరువా, ఓబయ్య కాలనీలోని మండల విద్య వనరుల కేంద్రానికి అవసరమైన పోర్టబుల్ మైక్ సెట్‌ను రోటరీ క్లబ్ వారు అందజేశారు. ఈ సందర్భంగా దాత నాగేంద్రుడు మాస్టార్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎంఎస్ షేక్ బాజీ, ట్రెజరర్ పొత్తూరి నవీన్, జిల్లా ముఖ్యులు ఆలా శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేటర్ కూచి రామాంజనేయులు, ఎంఈఓ జఫరుల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఉత్పత్తులు అందించాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని గామాలపాడు సాగర్ సిమెంట్స్ ప్లాంట్ హెడ్ సుబ్బారావు కార్మికులకు పిలుపునిచ్చారు. ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా మంగళవారం సాగర్ సిమెంట్స్ పరిశ్రమలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మెరుగైన ప్రపంచం కోసం నాణ్యమైన సిమెంట్ ఉత్పత్తులను సమాజానికి అందించే బాధ్యత పరిశ్రమ రంగంపై ఉందన్నారు. ఒక్క సిమెంటే కాకుండా మిగతా అన్ని ఉత్పత్తులను కూడా మన్నికతో కూడిన నాణ్యమైన ఉత్పత్తులను అందించాలని యాజమాన్యాలను కోరారు. తొలుత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ విభాగం నుంచి మణిప్రసాద్, ఉద్యోగులు, కార్మికులు, మేనేజ్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డు మూసివేత తగదు

విశాలాంధ్ర-దాచేపల్లి : నడికుడి స్టేషన్‌కు వెళ్లే రోడ్డు మార్గాన్ని మూసివేసే ప్రతిపాదనను విరమించుకోవాలని రైల్వే ఉన్నతాధికారులను పల్నాడు బలహీన వర్గాల ఐక్య వేదిక నాయకులు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం వారంతా స్టేషన్‌కు వెళ్లి అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. దశాబ్దాల తరబడి ఉన్న రోడ్డు మార్గాన్ని హఠాత్తుగా గోడ కట్టి మూసివేయాలని సంబంధిత అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని విన్నవించారు. స్థానిక ప్రజలతో పాటు రైల్వే ప్రయాణికుల రాకపోకలకు ఎంతో సౌలభ్యంగా ఉన్న ఆ రోడ్డును మూసివేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. మాచర్ల, గురజాల నియోజకవర్గ ప్రజలతో పాటు స్థానికంగా నడికుడి, దాచేపల్లి, ఇరికేపల్లి, గోగులపాడు, నారాయణపురం తదితర గ్రామాలకు చెందిన ప్రయాణికులు ఇబ్బందులుపడతారని ఆవేదన వ్యక్తం చేశారు. దాని చుట్టూ ఉన్న చిరు వ్యాపారులంతా జీవనోపాధి కోల్పోతారని పేర్కొన్నారు. కావున గోడ నిర్మించి ప్రజలకు ఇక్కట్లకు గురి చేయవద్దని ఉన్నతాధికారులను కోరారు. వారిలో కౌన్సిలర్ షేక్ షరీఫ్, మాశెట్టి పుల్లారావు, గద్దల వేదమణి, గరికపాటి వెంకట్ కుమార్‌తో పాటు పలువురు ఉన్నారు.

గూగుల్ డేటా సెంటర్‌తో
రాష్ట్రంలో కొత్త ఆర్థికశకం ప్రారంభం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: విశాఖ కేంద్రంగా రూ. 87,250 కోట్లతో గూగుల్ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్‌తో రాష్ట్రాభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. గూగుల్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖని తమ ఎంపికగా చేసుకోవడం కూటమి ప్రభుత్వం, రాష్ట్రంలోని వనరులకు లభిస్తున్న గౌరవంగా భావిస్తున్నామన్నారు. దీని ద్వారా బ్రాండ్ ఏపీకి పెట్టుబడిదారులే ప్రచారకర్తలన్న నినాదాన్ని సీఎం చంద్రబాబు మరోసారి నిజం చేసి చూపించారన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్, యాక్సెంచర్, సిఫీ, సత్వా, డబ్ల్యూఎన్ఎస్ ఇలా ప్రముఖ సంస్థలన్నీ ఏర్పాటు చేయనున్న ఐటీ ప్రాంగణాలతో సాగరనగరం రూపురేఖలన్నీ మారబోతున్నాయని తెలిపారు. మంగళవారం ఈ మేరకు పత్రికాప్రకటన విడుదల చేసిన ఆయన గూగుల్ డేటా సెంటర్ ద్వారా రాష్ట్రంలో కొత్త ఉద్యోగావకాశాలు, భారీ పెట్టుబడులు, అత్యాధునిక టెక్నాలజీతో వ్యాపార వాతావరణం ఏర్పడనుందని పేర్కొన్నారు. 2029 నాటికి ఒక్క ఐటీ రంగంలోనే 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పించాల్సిన లక్ష్యంతో ప్రభుత్వం ఒక్కో అడుగు ముందుకు వేస్తోందన్నారు. గూగుల్ ఒప్పందం ద్వారా దేశ చరిత్రలోనే అతిపెద్ద సింగిల్ ఎఫ్‌డీఐ సాధించడం చంద్రబాబు, లోకేష్ శ్రమ, సమర్థత, నిబద్ధతకు తార్కాణంగా పేర్కొన్నారు. గూగుల్ సహా మిగిలిన సంస్థల డేటా సెంటర్లు, జీసీసీల ఏర్పాటుతో విశాఖ దేశంలోనే మొట్ట మొదటి ఏఐ నగరంగా కూడా రూపుదిద్దుకోనుందని ఐటీలో మేటిగా కావడానికి ఇది ఎంతో దోహదం చేస్తుందన్నారు. దీనిద్వారా ఆంధ్రప్రదేశ్ పోటీ పొరుగు రాష్ట్రాలతో కాదు ప్రపంచంతోనే అని చాటి చెప్పగలుగుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. త్వరలో అందుబాటులోకి రానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, విశాఖ నగరం, వీఎంఆర్డీఏ పరిధిలో రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న మౌలిక వసతులతో రానున్న రోజుల్లో మరిన్ని భారీ పెట్టుబడులు కూడా వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ, రాయలసీమ ప్రాంతంలో రక్షణ, ఏరో స్పేస్, సెమీ కండక్టర్ ఇండస్ట్రీల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలతో 3 ప్రాంతాలూ సమంగా అభివృద్ధి చెందుతాయన్నారు. వీటన్నింటి ద్వారా ఎక్కడి యువతకు అక్కడే ఉపాధి లభిస్తుందని, ఉన్నత స్థాయి వేతనాలు, సొంత రాష్ట్రం, దేశం విడిచి వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు.

రక్తదానంపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-దుర్గి : రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారని తహశీల్దార్ కరుణకుమార్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ అన్ని శాఖలతో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా గత వారం క్రితమే సమావేశం ఏర్పాటు చేయాలని ప్రొసీడింగ్ పంపించారని, ప్రతి డిపార్ట్‌మెంట్‌లో ఉన్న మండల స్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ వారి ద్వారా గ్రామాల్లో అవగాహన కల్పించి బ్లడ్ డొనేషన్ చేయడానికి మండల స్థాయిలో శిబిరం ఏర్పాటు చేయమని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారని తెలిపారు. ఎవరెవరు బ్లడ్ ఇస్తారు, ఎన్ని యూనిట్లు వస్తాయో బుధవారం సాయంత్రం కల్లా తహశీల్దార్ కార్యాలయానికి లిస్ట్ పంపిస్తే జిల్లా స్థాయి అధికారులకు నివేదిక రూపంలో లిస్ట్ పంపిస్తే, జిల్లా స్థాయి నుంచి మొబైల్ బ్లడ్ డొనేషన్ డాక్టర్స్ టీమ్ వస్తారని, వారికి విశాలమైన హాల్ ఏర్పాటు చేయమని ఆదేశించారు. ఆరోగ్యవంతులైన వారు, ఆసక్తి కలవారు బ్లడ్ డొనేషన్ చేయవచ్చన్నారు. వారం క్రితం వినుకొండలో జరిగిన శిబిరంలో 40 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి: ఎంపీడీఓ

విశాలాంధ్ర-దుర్గి : గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపీడీఓ సుగుణ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, థీమ్-5, క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐక్యరాజ్య సమితి సూచించిన థీమ్-5లోని 17 అంశాలు అమలు, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, పచ్చదనం-పరిశుభ్రత సాధ్యమవుతుందని ప్రోగ్రామ్ ట్రైనర్ శేషగిరి శిక్షణ ఇచ్చారు. గ్రామాలు పరిశుభ్రంగా లేకపోతే మురికి కూపాలుగా తయారు అవుతాయని, వ్యర్థాల సేకరణ చేయకపోతే కలిగే నష్టాలను తెలియజేశారు. గ్రామాలను పచ్చదనంగా, పరిశుభ్రంగా మార్చడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామాల నుంచే అభివృద్ధి ప్రారంభం కావాలని అన్నారు. తొలుత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏఓ శివప్రసాద్, ఇన్‌చార్జ్ డిప్యూటీ ఎంపీడీఓ రాజు, పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, స్వేచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ బెంజిమెన్ పాల్గొన్నారు.

బాలికలకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-పెదకూరపాడు : ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా 75 తాళ్లూరు జడ్పీ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ ఆటలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యంగా ఉండాలంటే బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన ద్వితీయ తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, అంగన్‌వాడీ కె.లక్ష్మీనరసమ్మ, లక్ష్మీ, రమాదేవి, శివకుమారి, ఆశా కార్యకర్తలు ఎం.శివలీల, టి.వజ్రం, విద్యార్థులు పాల్గొన్నారు.

స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-గురజాల : గురజాల శ్రీ పాతపాటమ్మ అమ్మవారి దేవాలయంలో స్మైల్ ఫౌండేషన్ దాతల సాయంతో అన్నదానం జరుపుతుంది. మంగళవారం జరిగిన అన్నదానానికి గురజాలకు చెందిన చందోలు రాంబాబు, కుమారి దంపతుల కుమార్తె సత్యప్రియ సహకారాలు అందించగా ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షుడు బండి రవి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాత సత్యప్రియను స్మైల్ ఫౌండేషన్ సన్మానించింది. మెంబర్ గుండా సైదారావు, కె.సతీష్, కె.హనుమంతరావు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్యుల సమ్మెకు ఉద్యోగులు సంఘీభావం

విశాలాంధ్ర-రెంటచింతల : ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ 10 రోజులుగా పీహెచ్‌సీ వైద్యులు చేస్తున్న నిర్వధిక సమ్మెకు స్థానిక పీహెచ్‌సీ ఉద్యోగులు సంఘీభావంగా మంగళవారం స్థానిక పీహెచ్‌సీ ముందు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ ఎన్.కోటేశ్వరరావు మాట్లాడుతూ వైద్యులు చేస్తున్న డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం తీసుకునే సత్వర నిర్ణయాల వలన పేద ప్రజలకు గ్రామ స్థాయిలో మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నందున ప్రభుత్వం వైద్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నుంచి ఉద్యోగులకు రావాల్సిన సుమారు రూ.32 వేల కోట్లు బకాయిలు విడుదల చేయాలని, నూతన పీఆర్సీ కమిటీని సత్వరమే ఏర్పాటు చేయాలని, జీఓ 143ను రద్దు చేయాలని వైద్యుల డిమాండ్లలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓలు ఏడి శర్మ, ఎ.ఆంజనేయులు, ఆరోగ్య సిబ్బంది వెంకట రమణ, లక్ష్మీ, సులోచన, మౌనిక, ఎల్లి దుర్గారావు, ఎంఎల్‌హెచ్‌పీలు మనీషా, మౌనిక, మేరీ, ప్రశాంతి, హెల్త్ అసిస్టెంట్ ఖాసింసా, ఎఫ్ఎన్ ఓ.పద్మ, ఎస్.బాల కిరణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కనక నారాయణ మృతికి జీవీ సంతాపం..

విశాలాంధ్ర-వినుకొండ: శావల్యాపురం మండలం వయకల్లు గ్రామ మాజీ ఉపసర్పంచ్, ప్రముఖ కళాకారుడు కర్రె కనక నారాయణ (60) మృతికి ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సంతాపం తెలిపారు. కనక నారాయణ గ్రామంలో టిడిపి నాయకుడిగా, మాజీ ఉపసర్పంచ్‌గా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని అన్నారు. కళారంగానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. ఆయన మృతి కళారంగానికి తీరని లోటని అన్నారు. సినీ కోఆర్డినేటర్‌గా, సాంఘిక నాటకాల రచన, ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి నాడు మాజీ సీఎం స్వర్గీయ ఎన్టీఆర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఉత్తమ కళాకారుడు కనక నారాయణ అని కొనియాడారు. కళాభారతి కల్చరల్ థియేటర్స్ సంస్థను స్థాపించి ఎందరో యువతకు మార్గదర్శకులు అయ్యారని, అటువంటి ఉత్తమ కళాకారుడు లేకపోవడం బాధాకరమన్నారు. గ్రామంలో ప్రజలకు, పార్టీకి, రాష్ట్రవ్యాప్తంగా కళారంగానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేస్తూ కుటుంబ సభ్యులకు జీవీ ఆంజనేయులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బొల్లా వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే మచ్చ: శైలజ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మహిళల పట్ల వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే మచ్చ అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. మహిళలను కించ పరిచే విధంగా ఆయన చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర మహిళా కమిషన్‌ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 'ఆడవాళ్లంతా తాగుబోతులు' అన్న బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలపై మంగళవారం మీడియా కథనాలు దుమారం రేగాయి. ఈ వ్యవహారంపై ఆమె తీవ్రంగా స్పందించారు. ఆయన దిగజారుడు మాటల్ని బట్టి బొల్లా బ్రహ్మనాయుడుకి మహిళల పట్ల ఉన్న చులకన భావం అర్థమవుతుందన్నారు. మహిళలను అగౌరవపరిచినందుకు బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిన నైతిక బాధ్యత ఆయనపై ఉందని, అలా చేయకుంటే మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణిస్తుందని శైలజ హెచ్చరించారు. ప్రజాప్రతినిధుల మాటలు ప్రజలు ఆదర్శవంతంగా స్వీకరించేలా ఉండాలి తప్ప అసహ్యించుకునేలా ఉండరాదని హితవు పలికారు. సంస్కారవంతులెవరూ బొల్లా మాదిరిగా మాట్లాడరని, మహిళలను అవమానించే నాయకులు ప్రజాసేవకు అనర్హులన్నారు. ఒక మహిళపై ఎవరైనా వ్యాఖ్యలు చేసే ముందు వారింట్లో తల్లి, చెల్లి, భార్య, నిత్యం పూజించే దేవత కూడా మహిళనే అనేది గుర్తుపెట్టుకోవాలన్నారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ప్రతీ వ్యాఖ్యను కూడా కమిషన్ తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. ఇలాంటి రాజకీయ నేతలపై నిఘాపెట్టి ప్రభుత్వ పెద్దలు సైతం ఇలాంటి విష సంస్కృతిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు.

గూగుల్ రాకతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి: దేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గూగుల్ క్లౌడ్ సంస్థతో చేసుకున్న ఒప్పందం శుభపరిణామమని, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ది చెందుతుందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. పారిశ్రామికంగా, ఆర్థికంగా దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అతి తక్కువ సమయంలోనే ఆయారవుతుందన్నారు.

మంగళవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. యంగెస్ట్ స్టేట్‌గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హైయస్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్ స్టేట్‌గా నిలుస్తుందని, యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరోవైపు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి చేస్తున్న కృషి రాష్ట్రానికి వస్తున్న కంపెనీలే నిదర్శనమన్నారు. ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్‌ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేస్తుందని, ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయని స్పష్టంచేశారు. 12 నెలలు పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించి రూ. 1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమని కొనియాడారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్‌గా మారుతుందన్నారు. దేశం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.

అమ్మవారి బంగారం మాయంపై సమగ్ర విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-పెదకాకాని : శివాలయంలో భ్రమరాంబ అమ్మవారికి సంబంధించిన 30 గ్రాముల బంగారం మాయం అవటంపై సమగ్ర విచారణ చేయించాలని వైసీపీ మండల అధ్యక్షులు ఎం.మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. రెండు నెలల నుంచి కనిపించని బంగారం రాత్రికి రాత్రే ఎట్లా కనపడిందీ దీనిపై భక్తులకు అనేక అనుమానాలు ఉన్నాయని కావున దీనిపై సమగ్ర విచారణ చేయాలని మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. కొంతమంది అర్చకులు ఆలయ పవిత్రతను దెబ్బతీస్తున్నారని, అలాగే ఆలయానికి సహాయ కమిషనర్ ఆలయ పాలనలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, స్థానిక ఎమ్మెల్యే ఈ విషయం పట్ల ఇంతవరకు స్పందించలేదని భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా వెంటనే ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలని మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టి.నాగేశ్వరరావు, పి.విజయబాబు, ఉదయశంకర్, ఏ.వెంకట్రావు, భాను, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చారిత్రాత్మక ఘట్టం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఒప్పందం ఒక చారిత్రాత్మక ఘట్టమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ దూరదృష్టి ఫలితంతోనే ఇది సాధ్యమైనదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఒక ప్రకటనలో అన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గూగుల్‌తో కుదుర్చుకున్న ఒప్పందం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయమని పేర్కొన్నారు.

బాలికలు కుటుంబాలకు మూల స్తంభాలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం : బాలికలు కుటుంబాలకు మూల స్తంభాల వంటి వారని, వారికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహిళా, శిశు సంక్షేమ శాఖ గుంటూరు జిల్లా అభివృద్ధి అధికారి జి.ప్రసన్న అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన ఫిరంగిపురం డాక్టర్ రంజన్ బాబు కమ్యూనిటీ జూనియర్ కళాశాలలో బాలికల హక్కులు వారి రక్షణపై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీడీ జి.ప్రసూన బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికల సాధికారత, సురక్షిత, బాల్య జీవితాలు, బాల్య వివాహాల నివారణపై ముఖ్య అంశాలను తెలియజేశారు. బాలిక ఒక కుటుంబానికి మాత్రమే కాదని సమాజ అభివృద్ధి కూడా ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్డు సంస్థ జాయింట్ డైరెక్టర్ కె.పుష్పలత, ఆర్‌సీజేసీ కళాశాల ప్రిన్సిపాల్ డి.సుదర్శన్, సెయింట్ జేవియర్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్ మణి బాబు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సామాగ్రిపై జీఎస్టీ తగ్గింపుతో ఊరట : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నిర్మాణ రంగ వస్తువులపై జీఎస్టీ తగ్గింపు ద్వారా సామాన్యులకు ఇంటి నిర్మాణం సులభమయ్యే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "బిల్డింగ్ డెవలపర్స్, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్స్" అంశంపై క్రెడాయ్, నరేడ్కో, బిఏఐ సభ్యులు, బిల్డర్లు, డెవలపర్లు, కాంట్రాక్టర్లు, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ సప్లయర్స్ (సిమెంట్, పెయింట్స్, ఇంటీరియర్, ఎక్టీరియర్), హార్డ్‌వేర్ షాపుల ఎగ్జిబిషన్ స్థానిక ఏసి కాలేజ్ సెమినార్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత ఎగ్జిబిషన్ లోని స్టాల్‌లో జీఎస్టీ తగ్గింపు కు పూర్వం, ప్రస్తుతం ఎంత ధరలు ఉన్నదీ తెలుసుకొని, ప్రతి ఒక్కరూ తగ్గింపు ధరలతోనే విక్రయించాలని తెలియజేశారు. డిప్యూటీ మేయర్ సజీలా, జీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గుంటూరు వారి కోర్టులో
ఐ.ఏ. 1/2024 ఇన్ ఓ.యస్. నెం. 202/2024
బిట్వీన్ :
Mandalaneni Jawahar Lal ..పిటీషనర్/వాది
ఎదిరి
Kondaveeti Srinivasa Rao ....రెస్పాండెంట్/ప్రతివాది
To,
Kondaveeti Srinivasa Rao, S/o. Chinna Raja Rao, Door No. 8-12-12/B, 9th Line, Nehrunagar, Guntur.
పై నెంబరు దావాలో ఐ.ఏ.1/2024 పిటీషన్‌లో మీకు శ్రీకోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించిననూ మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఆర్డరువేస్తూ మీ హాజరు కొరకు **ది.23-10-2025** తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉ॥గం॥**10-30**ని॥లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా తేది. 23-10-2025
KALYAN DILEEP SUNKARA, K. SHARMILA RENU,
పిటీషనర్/వాది తరుపు అడ్వకేట్స్, గుంటూరు/హైదరాబాద్. సెల్ : 7013130604

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ,
M.A. No. 74/2025 & 75/2025

Sl. No.	Case No.	F.A. No.	Petitioners/ Complainants	Respondent/ Opposite Party
1.	MA 74/2025	178/2019	చిలువూరి పద్మావతి దేవి లీగల్ హెయిర్స్ సి. హెచ్. శ్రీనివాసరావు, సి. హెచ్. విష్ణు వర్ధన్ సి. హెచ్. తేజస్విని	Vs. మెస్సర్స్ విజయసారథి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ అల్లాభక్షు&అనదర్.
2.	MA 75/2025	179/2019	చిలువూరి పద్మావతి దేవి లీగల్ హెయిర్స్ సి. హెచ్. శ్రీనివాసరావు, సి. హెచ్. విష్ణు వర్ధన్ సి. హెచ్. తేజస్విని	Vs. మెస్సర్స్ విజయసారథి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ అల్లాభక్షు & అనదర్.

నోటీసు
మెస్సేర్సు విజయసారథి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ డైరెక్టరు, సయ్యద్ అల్లాభక్షు, తండ్రి సయ్యద్ రసూల్, డోర్ నెం.6-11-42, అయ్యప్ప కాంప్లెక్సు, ఫస్ట్ ఫ్లోరు, 11/1, అరండల్ పేట, గుంటూరు 522002 అండ్ అనదర్. 2) సయ్యద్ అల్లాభక్షు, S/o. సయ్యద్ రసూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ మెస్సర్స్ విజయసారథి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, R/o.ఫ్లాటు నెం.3, రిటవి ఎపార్టుమెంట్స్, 2వ లేన్, కృష్ణనగర్, గుంటూరు, గుంటూరుజిల్లా, మీలో 1, 2 వార్లు ఈపైన తెలపబడిన పిటీషన్ దార్లకు లోగడ AP State Consumer Disputes Redressal Commissionలో రూ.25000/-లు (Twenty Five Thousand) చొప్పున Deposit చేసి ఉన్నారు. కావున పైన తెలిపిన ప్రతి పిటీషన్దారుకు ఒక్కొక్కరికి రూ.25000/-లు (ఇరవై ఐదు వేల రూపాయలు) చొప్పున అమౌంటును డ్రా చేసుకొనుటకు పర్మిషన్ ఇవ్వవలసినదిగా Honourable A.P. State Commission, Vijayawada వారికి పర్మిషన్ పిటిషన్లు దాఖలుచేసుకొనిఉన్నారు. Hon'ble A.P. State Commission, Vijayawada వారి ఉత్తర్వుల ప్రకారం గౌరవనీయులైన కమీషనర్ విజయవాడ వారి సమక్షములో ది.12.11.2025 ఉ॥గం॥10.30ని॥లకు మీహాజరు నిమిత్తం వాయిదా వేయబడినది. కావున సదరు తేది మరియు సమయానికి స్వయంగా లేదా మీ న్యాయవాది ద్వారా గాని Hon'ble A.P. State Consumer Disputes Redressal Commission 1వ ఫ్లోర్, సాయిటవర్స్, సిరీస్ కంపెనీ ప్రక్కన, కానూరు, విజయవాడ వారి సమక్షంలో హాజరు కావలసినదిగా మీకు ఇందు మూలముగా తెలియపరచడమైనది. లేని యెడల మీ పరోక్షముగా విచారింపబడి తీర్మానించబడునని (కోర్టు ఉత్తర్వులు ప్రకారము) తెలియజేయడమైనది.
K. SREE RAMA MURTHY
Adcocate, Vijayawada-520003
(Counsel for Petitioners), Cell No: 9246473270

ప్రకటన
మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మాచర్ల
O.S. No. 162 / 2023
బిట్వీన్ :
పల్బూరి నరసింహారావు ....వాది.
వర్సెస్
గుదె రవికుమార్ ...ప్రతివాది.
To,
గుదె రవికుమార్, తండ్రి. రత్తయ్య, హిందూ, వయస్సు 43 సంవత్సరములు, వ్యాపారం, R/o. Door No.:4-21-691,2వ లైను, విజ్ఞానంద బాలకుటీర్ వద్ద గుంటూరు.
పైన తెలిపిన దావాను మీపై మీరు ఇచ్చిన 1) 100,000/-లు, 2) 100,000/-లు, 3) 1,50,000/-ల విలువైన చెక్కులు ఆధారము చేసుకొని, దావా దాఖలు చేయగా మీకు శ్రీ కోర్టు వారు సమన్లు నిమిత్తము ఆర్డర్ వేయగా, మీకు ఎన్ని పర్యాయములు బత్తా చెల్లించిననూ, మీరు సమన్లు తీసుకొనియుండలేదు. కావున మీకు ది.17-10-2025న వాయిదా అయిఉన్నది. మీరు **ది.17-10-2025**న ఉ॥గం॥**10:30**ని॥లకు స్వయముగా గాని, లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు యున్నయెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షముందు దావా తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
వాయిదా ది. 17-10-2025.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
చిలమకూరి నాగిరెడ్డి, అందుగుల బాలజోజి
వాది తరపు న్యాయవాదులు,మాచర్ల - 522426.
సెల్ : 9441129568, 9866499323.

పేరు మార్చుకొనుట
నన్నూరి గౌరి శంకర్ రావు (పాత పేరు), తండ్రి. శ్రీనివాసరావు అడ్రస్: డోర్.నెం.7-340, మన్నెం వారి వీధి, మంగళగిరి, గుంటూరుజిల్లా, ఎ.పి. అను నేను నా యొక్క పేరు నన్నూరి గౌరిశంకర్ (క్రొత్త పేరు),తండ్రి. శ్రీనివాసరావు. ఇప్పటి నుండి నా యొక్క పేరు నన్నూరి గౌరి శంకర్ (క్రొత్త పేరు) తండ్రి శ్రీనివాసరావు గా మార్పుచేసుకొనటమైనది.

నోటీసు
మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ మాచర్ల
E.P. No. : 5/2014 in O.S. No. : 96/2012.
బిట్వీన్,
బొలినేడి తులసమ్మ (డైడ్),ఆమె వారసులు బొలినేడి రంగమ్మ మరియు 2 ఇతరులు ....DHRs.
మరియు
కోట ఆదెయ్య మరియు 2 ఇతరులు. ...JDRs.
To,
1. కోట ఆదెయ్య, తండ్రి. నారయ్య, హిందూ, 58 సంవత్సరములు, R/o.ఓబులేసుని పల్లె, దుర్గి మండలం. JDR -1.
2. కోట లక్ష్మయ్య, తండ్రి. ఆదెయ్య, హిందూ, 37 సంవత్సరములు, R/o.ఓబులేసుని పల్లె, దుర్గి మండలం, పల్నాడు జిల్లా JDR -2.
3. కోట శ్రీనివాసరావు తండ్రి ఆదెయ్య, హిందూ, 35 సంవత్సరములు, R/o. ఓబులేసుని పల్లె, దుర్గి మండలం, పల్నాడు జిల్లా JDR -3.
పై నెంబరు E.P లో DHR amended E.Pని గురించి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనడం లేదు. కనుక పై నెంబరు amended E.P.లో మీకు గల అభ్యంతరములను మీరు స్వయంగా గాని, లేక శ్రీ కోర్టు వారి అన్ని ప్రశ్నలకు జవాబు ఇవ్వగల న్యాయవాది ద్వారా గాని **ది.29-10-2025**న పై కోర్టు వారి ఎదుట ఉ॥గం॥**10:30**ని॥లకు హాజరు కావలెయును. లేని యెడల E.Pని మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేదీ : 29/10/2025.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గంధ్రకోట శ్రీనివాసరావు
DHR తరపు న్యాయవాది. మాచర్ల - 522426.

CHANGE OF NAME
I, Gumpena Venkata Maheswari (Old Name), D/o. Satyanarayana Gumpena, R/o. Flat No. 302, PR Heights, Opp. Bapuji Vidyalayam, Atmakuru Village, Mangalagiri Mandal, Guntur Dist. - 522503. A.P. Hence, I have changed my name to **KUNTUMALLA MAHESWARI** (New Name), W/o. Narayana and hereafter my name is known as **KUNTUMALL MAHESWARI** W/o. Narayana.

SUIT SUMMONS
IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION):: VINUKONDA
O.S. No. 415 / 2023
Between:
ICICI BANK Ltd, Lakshmipuram, Guntur, Rep.by it's Power of Attorney Holder. ...Plaintiff
And
Dasari Krishna & Another. ...Defendants
To,
D-1: Dasari Krishna, S/o. Appala Swamy,
D-2: Dasari Kori Devi, W/o. Balaiah, Both are R/o. Door No.34-19-3, Indira Nagar, Near Temple, Vinukonda (Town& Mandal) Guntur Dist, Presently Palnadu Dt-522647.
పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:22-10-2025**న ఉ.గం.**10-30** ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:22-10-2025
K.P. LAW FIRM
B.S.R.K. PRASAD, Advocate for Plaintiff, 4/2 Arundelpet, Guntur.

తాగునీటిని క్లోరిన్ టెస్ట్ చేయాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరంలో నగరపాలక సంస్థ సరఫరా చేసే తాగునీటిని ఎప్పటికప్పుడు క్లోరిన్ టెస్ట్ చేయాలని, ఎక్కడైనా పైప్ లైన్ లీకులు గుర్తిస్తే తక్షణ మరమత్తు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ భారత్ పేట, అరండల్ పేట, అశోక్ నగర్, రెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్ లో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను నేరుగా పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో డిఈఈ రమేష్ బాబు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

16 నుంచి సూపర్ జీఎస్టీ ఉత్సవ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గుంటూరు ఉత్సవ్‌ను నిర్వహిస్తున్నట్లు జీఎస్టీ జాయింట్ కమిషనర్ బి.గీత మాధురి తెలిపారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గుంటూరు జిల్లా ఉత్సవ్‌కు ప్రత్యేకంగా లోగో తయారు చేశారన్నారు. జీఎస్టీ 2.0 పై వినియోగదారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు గుంటూరు జిల్లా ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఏసీ కళాశాల ఆడిటోరియం హాల్‌లో ఉత్సవ్ జరుగుతుందని అన్నారు. గృహోపకరణాలు, క్రీడా పరికరాలు, జిమ్ ఫిట్నెస్, సోలార్, బుక్స్ స్టేషనరీ, కెమిస్ట్ డ్రగ్గిస్ట్, అన్ని రకాల ఎలక్ట్రానిక్స్ వస్తువులు తదితర వాటికి సంబంధించి దాదాపు 70 స్టాల్స్ ఏర్పాటు చేస్తారని వివరించారు. జిల్లా ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పల్నాడు ఎక్స్‌ప్రెస్ హాల్ట్‌కు సానుకూల స్పందన

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు రైల్వే స్టేషన్‌లో పల్నాడు, రేపల్లె ఎక్స్‌ప్రెస్ రైళ్ళ హాల్ట్ గురించి తనస్థాయిలో సహకరిస్తానని గుంటూరు రైల్వే డివిజినల్ మేనేజర్(డీఆర్ఎం) సుధేష్ణ హామీ ఇచ్చారు. నరసరావుపేట ఎంపీ లావుశ్రీకృష్ణదేవరాయలు లేఖతోపాటు పెదకూరపాడు, పరిసర గ్రామాలకు చెందిన ప్రజల నాలుగు వేల సంతకాలు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లేఖ, స్థానిక సంస్థల తీర్మానాల ప్రతులతో కూడిన సవివరమైన సమాచారంతో వినతి పత్రాన్ని మంగళవారం డీఆర్ఎంకు సమర్పించారు. అనంతరం హైదరాబాద్ రాకపోకలకు రైలు ప్రయాణ సౌకర్యం లేక ఈ ప్రాంత ప్రజలు పడుతున్న అవస్థలను వివరించగా ఆమె శ్రద్ధగా విని సానుకూలంగా స్పందించారు. పల్నాడు ఎక్స్‌ప్రెస్ నిలుపుదలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని డీఆర్ఎంను కోరారు. ఈ కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరచ్చంద్ర జ్యోతిశ్రీ, పెదకూరపాడు మాజీ సర్పంచ్ భాష్యం ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి అర్తిమళ్ల రమేష్, క్రోసూరు మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ బెల్లంకొండ రామగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

అదాలత్‌తో 27 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విద్యుత్తు వినియోగదారుల అదాలత్‌లో 27 కేసులు పరిష్కరించినట్లు ఏపీసీ డీసీఎల్ వేదిక చైర్‌పర్సన్ ఎన్.విక్టర్ ఇమ్మానుయేలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా తన పరిధిలోని 7 సర్కిల్ కార్యాలయాల్లో ఇప్పటికే 250 అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామన్నారు. తద్వారా వేలాదిమంది వినియోగదారుల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. వినియోగదారులు తమ సమస్య ఉత్పన్నమైన నాటినుంచి రెండు సంవత్సరములలోపు సమస్యను ఎప్పుడైనా పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ వేదికపై 30 మంది వినియోగదారులు సమస్యలపై అర్జీలు అందించారని తక్షణమే వాటిలో విద్యుత్ లైన్సులో లెవెల్, విద్యుత్తు వైర్లు డ్యామేజీ, లైన్ ట్రాన్స్‌ఫార్మర్స్, అధికంగా వచ్చిన విద్యుత్ బిల్లులు, టైటిల్ చేంజ్ వంటి 27 సమస్యలను పరిష్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్థిక సభ్యులు ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా పర్యవేక్షక అధికారి డాక్టర్ పి.విజయకుమార్, సీనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్ బి.వెంకటేశ్వరరావు, మాచర్ల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.సింగయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ రామయ్య పాల్గొన్నారు.

స్వామి హుండీ ఆదాయం రూ.20,07లక్షలు

విశాలాంధ్ర-అమరావతి : శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి వార్ల దేవాలయంలో గత మూడు నెలల 7 రోజులు గడిచిన సందర్భంగా స్వామివారి హుండీలలో భక్తులు వేసిన కానుకలను మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ సహాయ కమిషనర్ ఆలయ కార్యనిర్వాహణ అధికారిని కె.రేఖ ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్భంగా భక్తుల ద్వారా స్వామివారి హుండీలలో వచ్చిన కానుకలు మొత్తం రూ.19,59,190లు, అలాగే అన్నదాన కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన హుండీలో భక్తులు వేసిన కానుకలు రూ.48,809లు మొత్తం రూ.20,07,999లు వచ్చినట్లు రేఖ తెలిపారు. కానుకల లెక్కింపు సందర్భంగా అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనధికార బాణసంచా నిల్వలు, విక్రయాలు ఉండరాదు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అనధికార బాణసంచా నిల్వలు, విక్రయాలు ఉండరాదని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా నిల్వలు, విక్రయాలపై సంబంధిత అధికారులతో మంగళవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో బాణాసంచా తయారీ, విక్రయాలు, నిలువలు, రవాణా తదితర సందర్భాల్లో ఎక్కడా ఎటువంటి దుర్ఘటనలు, అవాంఛిత సంఘటనలు జరగరాదని స్పష్టం చేశారు. నిబంధనలు అమలు అధికారులు పక్కాగా వ్యవహరించాలని, వారు చేపట్టిన అంశాలను ప్రజలకు తెలియజేసి చేపడుతున్న పర్యవేక్షణ పట్ల విశ్వాసం కల్పించాలని ఆదేశించారు. అనధికార బాణాసంచా తయారీ, విక్రయాలు, నిలువలు, రవాణా తదితర అంశాలపై స్పష్టమైన నిఘా, సమాచారం కలిగి ఉండాలని చెప్పారు. రెవిన్యూ, పోలీస్, విపత్తులు-అగ్నిమాపక శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. అన్ని శాఖలు సమష్టిగా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అనధికార బాణాసంచా తయారీ, విక్రయాలు, నిలువలు, రవాణా గుర్తిస్తే వాటిని సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రతీ అంశాన్ని తీవ్రంగానే పరిగణించాలని, ఎటువంటి అలసత్వం ఉండరాదని అన్నారు. ఎక్కడ ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని చెప్పారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో డీఆర్వో ఖాజా వలి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నకిలీ మద్యం తయారీ వ్యవహారంపై సీబీఐ ఎంక్వయిరీ వేయాలి

వైసీపీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు జిల్లా : నకిలీ మద్యం తయారీ వ్యవహారంలో బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఈ వ్యవహారంపై సీబీఐ విచారణకు ప్రభుత్వం ఆదేశించాలని కోరుతూ వైసీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మంగళవారం స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యాలయం నుంచి ఎక్సైజ్ శాఖ కార్యాలయం వరకు వైసీపీ నాయకులు నకిలీ మద్యం వ్యవహారం గుట్టు తేల్చాలని కోరుతూ భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ నారా వారి సారాను వెంటనే నిషేధించాలని, నారా వారి కల్తీ మద్యం తయారీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, కొద్దిరోజుల క్రితం అన్నమయ్య జిల్లా ములకల చెరువులో పట్టుబడిన నకిలీ మద్యం తయారీ వ్యవహారంలో తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జయచంద్రారెడ్డి, విజయవాడకు చెందిన జనార్ధన్ రావు ఏ1, ఏ2లు, వీరు మూడు యంత్రాలు పెట్టి 45 లక్షల లీటర్ల మద్యాన్ని స్పిరిట్, రంగులు కలిపి బ్రాండెడ్ లేబుళ్లు వేసి ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలల కాలంలో రాష్ట్రమంతా పాల ట్యాంకర్లు, వాటర్ ట్యాంకర్లలో 48 కోట్ల మద్యం బాటిళ్లను తరలించి, 70 వేల బెల్టు షాపుల ద్వారా అమ్మకాలు జరిపి సుమారు రూ.48 వేల కోట్లు అక్రమంగా అర్జించారని, ఈ అక్రమార్జనలో నారా చంద్రబాబు నాయుడు, లోకేష్‌లకు 30 శాతం వాటా అందిందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా మద్యాన్ని అమ్మకాలు జరిపితే, చంద్రబాబు నాయుడు 70 వేల బెల్టు షాపుల ద్వారా గ్రామాల్లో ఇంటింటికి మద్యాన్ని డోర్ డెలివరీ చేశాడు. ఈ నకిలీ మద్యం వ్యవహారంలో తెర వెనుక ఎవరున్నారో బయటకు తీయాలని, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తక్షణమే రాజీనామా చేసి నిష్పాక్షిగా దర్యాప్తుకు సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'మహిళా గ్రీవెన్స్ డే': ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి శుక్రవారం ప్రజల కోసం గ్రీవెన్స్ డే నిర్వహిస్తుండగా... తాను తన నియోజకవర్గ మహిళల కోసం ప్రతి మంగళవారం ప్రత్యేకంగా 'మహిళా గ్రీవెన్స్ డే' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మహిళలు తమ సమస్యలను అధికారుల ముందు చెప్పలేకపోతున్నారని, ఈ వేదిక ద్వారా వారు స్వేచ్ఛగా మాట్లాడి, వెంటనే పరిష్కారం పొందే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ప్రతి వారం సంబంధిత శాఖాధికారులను ఆహ్వానించి ఫాస్ట్ ట్రాక్ పరిష్కార విధానంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. ఇది కేవలం వినే కార్యక్రమం కాదు - సమస్య పరిష్కారం జరిగే వరకు మహిళలతో పాటు నిలిచే వ్యవస్థగా తీర్చిదిద్దుతామని అన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం త్వరలో ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకొనివస్తామని, దీని ద్వారా ఇంటి నుంచే ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: హరిబాబు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డీసీఎంఎస్ చైర్మన్ వడ్లమాని హరిబాబు, ఏపీటీడీసీ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుల సూచనల మేరకు మంగళవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్‌లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, సామాన్య కార్యకర్తల నుండి వచ్చిన ఫిర్యాదులు, వినతిపత్రాలు స్వీకరించి వినతులను అక్కడికక్కడే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వారు కూటమి ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాలకి, నిస్సహాయులకి న్యాయం జరిగేలా..ప్రతి ఒక్కరి మనసులో నమ్మకం కలిగించేలా ప్రజా ప్రాధాన్యతతో కూడిన కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు.

సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కాల్ బాయ్ వ్యాపారం ముసుగులో సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలు ఆయన వెల్లడించారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు గ్రామం సాయిబాబా గుడి బజారుకు చెందిన చోడ చైతన్య కృష్ణ పవన్... శైలజ, సునీత, నీలిమా అనే ఆడవారి పేర్లతో ఫేస్ బుక్‌లో అకౌంట్స్ ఓపెన్ చేసి ఇతరులకు ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పంపుతూ వారితో పరిచయం చేసుకుంటాడని, తరువాత వారితో కాల్ బాయ్‌గా చేస్తే డబ్బులు ఇస్తామంటూ మెసేజ్‌లు పంపిస్తాడన్నారు. వారికి నమ్మకం కుదరడం కోసం తన వద్ద కాల్ బాయ్‌గా పనిచేసే వారి మొబైల్ నెంబర్ ఇస్తాను... అతనితో మాట్లాడండి అని చెప్పి తన నెంబర్‌నే బాధితులకు ఇస్తాడన్నారు. ఆ తరువాత నిందితుడే వారితో వాయిస్ మార్చి మాట్లాడుతూ కాల్ బాయ్‌గా పనిచేయడంలో మోసం ఏమి లేదని, డబ్బులు సక్రమంగా ఇస్తున్నా రని నమ్మిస్తూ ఉంటాడన్నారు. బాధితులు కాల్ బాయ్‌గా పనిచేయడానికి ఒప్పుకున్న తరువాత రిజిస్ట్రేషన్ ఫీజు కట్టండి, మీకు ఐడీ నెంబర్, ఐడీ కార్డు ఇస్తామని పాత ఐడీ కార్డు చూపించి వారి వద్ద నుంచి రిజిస్ట్రేషన్ ఫీజు కింద రూ.20 వేలు, రూ.30 వేలను తన అకౌంట్‌లలో వేయించుకుంటాడన్నారు. ఈ క్రమంలో బాధితులకు ఇతర నెంబర్లతో ఫోన్ చేసి పోలీస్ అని చెప్పి 'నీవు ఆడవారితో అసభ్యముగా చాటింగ్ చేసి ఇబ్బందిపెడుతున్నట్లు నీ మీద కేసు అయినదని' బెదిరించేవాడని, మరలా వేర్వేరు నెంబర్లతో వాయిస్ మార్చి కానిస్టేబుల్ అని ఒకసారి, ఎస్సై, సీఐ అని ఒక సారి, హైకోర్ట్ అడ్వకేట్ అని ఒకసారి ఫోన్ చేసి కేసు నుంచి తప్పించడానికి డబ్బులు ఇవ్వమని భయపెట్టి బెదిరించి బాధితుల నుంచి డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటాడని చెప్పారు. ఇదేతరహాలో సుమారు ఆరు నెలల క్రితం గుంటూరు నగరం ఎస్వీఎన్ కాలనీకి చెందిన వ్యక్తికి శైలజ పేరుతో పరిచయమై బాధితుడిని బెదిరించి సుమారు కోటి రూపాయాల వరకు డబ్బులు తన అకౌంట్‌లో వేయించుకున్నాడని చెప్పారు. గతంలో కూడా నిందితుడు ఇటువంటి నేరాలకు పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. నింది తుడి నుంచి మొబైల్ ఫోన్‌లు, నాలుగు సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుడిని అరెస్ట్ చేయడంలో కృషి చేసిన పట్టా భిపురం సీఐ జి.వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్, పీఎస్సై ప్రదీప్, హెడ్ కానిస్టేబుల్ ప్రసాదరావు, ఐటీ కోర్ సీఐ నిస్సార్ భాషా, హెడ్ కానిస్టేబుల్ రాజా కిషోర్‌లను ఎస్పీ అభినందించి, వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

సీబీసీఎస్సీ సి ఉయ్యూరు వెస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-పెదపారుపూడి: సిబిసిఎన్‌సి ఉయ్యూరు వెస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ సమావేశం కడవకొల్లు చర్చిలో మంగళవారం జరిగిందని ఉయ్యూరు వెస్ట్ ఫీల్డ్ అధ్యక్షుడు, వెంట్రప్రగడ ఆ సంఘ పాస్టర్ రెవరెండ్ తిరివీధి ఫీటర్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వెంట్రప్రగడ చర్చిలో పీటర్ మాట్లాడుతూ సి బి సి ఎన్ సి ఆస్తులు అన్యాక్రాంతం అవటం వలన వాటిని కాపాడుకొనుటకు ఆరుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కమిటీలో రెవరెండ్ డాక్టర్ తిరువీధి పీటర్, కొమ్ము సువర్ణ రాజు, కొలకలూరి విజయబాబు, పచ్చి గళ్ళ దేవానందరావు, రెవరెండ్ డాక్టర్ కాటూరి రాజారత్నం లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు పీటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు బాప్టిస్ట్ సంఘం అధ్యక్షుడు పరిమి దీపక్, సి బి సి ఎన్ సి ఉయ్యూరు ఈస్ట్ ఫీల్డ్ సెక్రెటరీ రవి మాస్టారు (రవీంద్ర), సంఘ పెద్ద ఈడుపుగంటి పండు తదితరులు పాల్గొన్నారు.

మేరా యువభారత్ మై భారత్

విశాలాంధ్ర-తిరువూరు: కేంద్ర యువజన వ్యవహారా, క్రీడా మంత్రిత్వ శాఖ మేర యువ భారత్ మై భారత్ ఆధ్వర్యం లో స్థానిక ఇంజనీరిం గ్ కళాశాల శ్రీ వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నందు బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా, ఫిజికల్ యాక్టివిటీస్ ని ముందు తీసుకెళ్లడంలో మై భారత్ మేరా యువభారత్ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. కళాశాల లో బాయ్స్ క్యాటగిరీ వాలీబాల్ ,షాట్ పుట్, రన్నింగ్, ఉమెన్స్ క్యాటగిరి కబాడీ, రన్నింగ్ ,షార్ట్ పుట్ వంటి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై కేవిజివి సత్యనారాయణ,ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కేకేవి ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ వై నరసింహారావు, మైభారత్ టీ%శీ% పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత అభినందనీయమం : గోకవరపు



విశాలాంధ్ర - గుడివాడ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణా ఆర్యవైశ్య సంఘం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తొలుత ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకానికి నిర్వహించారు. ఈ సందర్భంగా గోకవరపు సునీల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాక దేవాలయాలలో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పిస్తూ పాలవరక డైరెక్టర్‌గా నియమించిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ పెద్దలు జవ్వాది గంగరాజు, బెజవాడ బాజేశ్వరరావు, బిజెపి నాయకులు సూరే గాంధీ, మోహన్‌రావు, నగేష్, పలువురు ఆర్యవైశ్య సంఘ పెద్దలు పాల్గొన్నారు.

తెలుగు జాతి కీర్తిని ఇనుమడింప చేసిన డాక్టర్ వెంపటి చినసత్యం

(నేడు 96వ జయంతి వేడుకలు)



విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లా కూచిపూడి లోని అగ్రహారంలో 1929 వ సంవత్సరం అక్టోబర్ 15వ తారీఖున కూచిపూడి నాట్య సాంప్రదాయ కుటుంబంలోజన్మించిన వెంపటి చినసత్యం చెన్నైలో నాట్యం అంటేభరతనాట్యమే అనుకుంటున్న రోజుల్లోనే కూచిపూడి నాట్య సాంప్రదాయాలు చెన్నై కళాభిమానులకు పరిచయం చేసి భరతనాట్యం తో పోటీగా కూచిపూడి నాట్యాన్ని కూడా దీటైన స్థానాన్ని సంపాదించి పెట్టిననాట్యలెజెండ్. కూచిపూడి నాట్యాన్ని నాట్యాచార్యులైన వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, తాడేపల్లి పేరయ్య శాస్త్రి, వెంపటి పెద్ద సత్యంలవద్ద అభ్యసించారు. 1947లో 17 ఏళ్లప్రాయంలో అమ్మ ఇచ్చిన కేవలం రెండు రూపాయలతో కాలినడకన అంచలంచలుగాచెన్నైకువెళ్లి అప్పటికే సినిమాల్లో నృత్య దర్శకునిగా కొనసాగుతున్న తన అన్నగారైన వెంపటి పెద్ద సత్యం వద్ద కూచిపూడి నాట్యం లోని పలు మెళకువలనునేర్చుకుని కూచిపూడి నాట్యంలో సరికొత్త ప్రయోగాలను చేయడానికి తన జీవితమంతా అంకితం చేసిన విదుషీమణి డాక్టర్ వెంపటి చినసత్యం. ఆయన కూచిపూడి నాట్యంలో రకరకాలజతులను, నాట్య ప్రక్రియలను విస్పష్టంగా వర్గీకరించి సనాతన నాట్య శాస్త్ర సమగ్ర విధివిధానాలతో మేళవించి ఎన్నెన్నో జతిస్వరాలు తిల్లానాలు వర్ణాలు సృజించిన నాట్యపరమేష్ఠి. ఆయన నృత్య దర్శకత్వంలో రూపొందించినకూచిపూడి నృత్య నాటికలు నేటికీ దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతలు పొందుతున్నాయంటే అతిశయోక్తి కాదు. చినసత్యం నృత్య దర్శకత్వంలో రూపొందిన శ్రీకృష్ణ పారిజాతం, మేనకా విశ్వామిత్ర, రుక్మిణి కళ్యాణం, క్షీరసాగర మధనం పద్మావతి శ్రీనివాసం, కిరాతార్జునీయం, చండాలిక, హరవిలాసంలాంటి కూచిపూడినృత్యనాటికలు ప్రాచుర్యం పొందాయి. 1963లో చెన్నైలో కూచిపూడి ఆర్ట్ అకాడమీ స్థాపించి వందలాది మంది శిష్యులను నాట్య దిగ్గజాలుగా తీర్చిదిద్దారు. వారిలో హేమ మాలిని, వైజయంతి మాల,మంజు భార్గవి, పద్మశ్రీ డాక్టర్ శోభా నాయుడు, బాలకొండలరావు,వాణిశ్రీ, ప్రభ, రత్న పాప, మాధవ పెద్ది సత్యం లతోపాటు కూచిపూడి కి చెందిన వేదాంతం రత్తయ్య శర్మ, పసుమర్తి కేశవ ప్రసాద్, చింతా రామనాథం,వేదాంతం రాధేశ్యాం, పసుమర్తి రామలింగ శాస్త్రి, చెంత రవి బాలకృష్ణ,ఏలేశ్వరపు శ్రీనివాసులు, పసుమర్తి మృత్యుంజయశర్మ , చింత ఆదినారాయణ శర్మ,చింతా రామ్మూర్తి, హరి రామ్మూర్తి, వేదాంతం వెంకట నాగ చలపతి రావు (వెంకు)లాంటి వారు ఎందరో ఉన్నారు. కేంద్ర సంగీతనాటకఅకాడమీ ఫెలోషిప్, రాష్ట్రపతి అవార్డు, భర్త కళా ప్రపూర్ణ కాళిదాసు సన్మాన అవార్డు, సర్ సింగర్ అవార్డు, సప్తగిరి సంగీత విద్వాన్ మణి, నాట్య కళాతపస్వి, నాట్య కళా భూషణ,కలైమామణి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విశిష్ట పురస్కారం, పద్మభూషణ్, 2011, 12లో జీవిత సాఫల్య పురస్కారం లాంటి అవార్డులు ఎన్నో పొందారు. 1984లోఅమెరికాలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో ఆస్థాననాట్యాచార్యులుగా కొనసాగారు. 2011లో హైదరాబాదులో అంతర్జాతీయ కూచిపూడి నృత్యం వేడుకలలో ఏకకాలంలో 2,800 మందితో తిల్లానా నృత్య ప్రదర్శన నిర్వహించి గిన్నిస్ పుస్తకంలో నమోదుకు ఆద్యులైనారు. ఆయన చెన్నైలో నాట్య ప్రచారం నిర్వహిస్తున్నాస్వగ్రామమైన కూచిపూడితోఎనలేని అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు. శ్రీ సిద్ధేంద్రకళాక్షేత్రంలో నాట్య శిక్షణ శిబిరాలు నిర్వహించిన వెంపటి కూచిపూడిలో నాట్య భంగిమలు, 108 కరణాలతోకూడినప్రవేశ ద్వారం ఏర్పాటుకు కూచిపూడి కి చెందిన ఐ.ఓ.సీ.ఉన్నతాధికారి పసుమర్తిఉదయభాస్కర్ సహకారంతో అవిరళ కృషి చేశారు.1983లో పసుమర్తి కేశవ ప్రసాద్, డాక్టర్ చింతా రామనాథం తదితరుల పర్యవేక్షణలోఏర్పాటైన అఖిలభారత కూచిపూడి నాట్యకళామండలి వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగారు. కూచిపూడి కి ఎనలేని పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టిన డాక్టర్ వెంపటి చినసత్యం అనారోగ్యంతో2012 జులై 29న చెన్నైలోని కూచిపూడి నాట్య అకాడమీలో తుది శ్వాస విడిచారు.ఆయన జయంతి సందర్భంగా అంతర్జాతీయ నాట్య దినోత్సవం వేడుకలను సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అలాగే పలువురు కూచిపూడి నాట్యాచార్యులు తమ నాట్య కళా పీఠాలలో కూడా నిర్వహించటానికి సన్నాహాలు చేసుకుంటున్నారు.

నవరాత్రుల్లో విక్రయాల్లో రికార్డు సృష్టించిన శాంసంగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, సానుకూల వినియోగదారుల సెంటిమెంట్లు, ఆకర్షణీయమైన పండుగ డీల్స్, టెలివిజన్‌లు, ఎయిర్ కండిషనర్‌లపై జిఎస్‌టి రేట్ల తగ్గింపు కారణంగా పండుగ అమ్మకాలకు బలమైన ప్రారంభాన్ని పొందినట్లు ప్రకటించింది. శాంసంగ్ తన గెలాక్సీ ఏఐ-ఆధారిత జెడ్ ఫోల్డ్7 ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్, గెలాక్సీ ఎస్25 సిరీస్, గెలాక్సీ ఎస్24 సిరీస్ పోర్ట్‌ఫోలియో నేతృత్వంలో, నవరాత్రి, దసరా పండుగ కాలంలో తన ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌ల అమ్మకాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని తెలిపింది. అంతేకాకుండా టెలివిజన్‌లు, ఎయిర్ కండిషనర్‌ల అమ్మకాల్లోనూ రికార్డు వృద్ధి నమోదయినట్లు శాంసంగ్ పేర్కొంది.

సౌత్‌లో ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంపై టెక్నోవేషన్-25 దృష్టిసారించింది

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఫిలిప్ మోరిస్ఇంటర్నేషనల్ (పీఎం ఐ)ఇటీవల దుబాయ్లో టెక్నోవేషన్ ఈవెంట్ను నిర్వహించింది. వినూత్న పొగ-రహితప్రత్యామ్నాయాలను వినియోగించుకోవడం ద్వారా గ్లోబల్ సౌత్లో ప్రజారోగ్యాన్నిమెరుగుపరచడంపై ఇది దృష్టి సారించింది. ధూమపాన రేట్ల తగ్గుదలను వేగవంతం చేసేందుకు, ఆరోగ్యకరమైనభవిష్యత్తుకు దోహదపడటానికి ఆవిష్కరణ, సైన్స్, సాంకేతికత శక్తివంతమైనసాధనాలుగా ఎలా పనిచేస్తాయో ఈ కార్యక్రమంలో ప్రధానంగా చర్చించారు. సంప్రదాయసిగరెట్లతో పోలిస్తే హానిని తగ్గించేందుకు తయారు చేసిన, వైజ్ఞానికంగా రుజువైన, దహన-రహితప్రత్యామ్నాయాల ద్వారా పొగ-రహిత భవిష్యత్తు అందుబాటులో ఉందని ఫిలిప్ మోరిస్ఇంటర్నేషనల్ (పీ ఏం ఐ)కార్యనిర్వాహకులు చాటిచెప్పారు. ఈకార్యక్రమంలో మాట్లాడుతూ, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ సీఈఓ జాసెక్సేల్జాక్ మాట్లాడుతూ, "సిగరెట్లు ఎప్పుడూ సులభమైన లేదా ఏకైకఎంపిక కాకూడదు. ప్రత్యేకంగా పొగ రహిత సాంకేతికత అందుబాటులో ఉంది. ఇది మార్పుకుసిద్ధంగా ఉన్నప్పటికీ, ఆవిష్కరణ ప్రజల జీవితాలను చేరుకున్నప్పుడు నిజమైన పురోగతిజరుగుతుంది. నియంత్రణాధికారులు, శాస్త్రవేత్తలు, పౌర సమాజం, వినియోగదారులుకలిసి పనిచేయడం ద్వారా మాత్రమే శాశ్వతమార్పునుసృష్టించగలమని వివరించారు.

పాత ఇందిరానగర్ కాలనీలో మౌళిక వసుతులు కల్పించండి

విశాలాంధ్ర-గుడివాడ : బేతవోలులోని పాత ఇందిరానగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించలని కోరుచూ భవిష్యత్ భద్రత దళం అధ్వర్యంలో నిరసన తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద పాత ఇందిరానగర్ కాలని వాసులతో కలసి భవిష్కత్ భద్రత దళం వ్యవస్థాపుకుడు వైవి మురళీకృష్ణ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి పాత ఇందిరానగర్ కాలనీ వాసులకు రోడ్లు, డ్రెయిన్లు, లైట్లు లేక అవస్తలు పడుతున్నారన్నారు. ప్రతి ఎన్నికల ముందు వివిధ రాజకీయపార్టీలకు చెందిన వారు వచ్చి మాకు ఓట్లు వేస్తే మీ వార్డుకు మౌలిక సదుపాయాలు కలిపిస్తామాని ఓట్లు వేయించుకొని వార్డు ప్రజలను మోసం చేస్తున్నరన్నారు. గత 25 సంవత్సరాలుగా మునిసిపాలిటికి ఇంటి పన్నులు, ఇతర ట్యాక్స్‌లు కడుతున్న మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో మునిసిపల్ అధికారులు విఫలం అవుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు సమస్యలను పరిష్కారించాలని లేని పోరాటం చేస్తామాని హెచ్చారించారు. అనతరం ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యం విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : పింగళి వెంకయ్య వైద్య కళాశాల ప్రిన్సిపల్ టి.టి.కే. రెడ్డి, సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆశాలత ఆధ్వర్యంలో నర్సింగ్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. గుండెపోటు సమయంలో సిపిఆర్ గోల్డెన్ అవర్ అని దానిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఒక్కరోజు నర్సులకు సిపిఆర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి వైద్యులు సిపిఆర్ పై పలు విషయాలను నర్సులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా ఇటీవల ఎక్కువ మంది గుండెపోటు కు గురవుతున్నారని, సరైన సమయంలో సిపిఆర్ అందక కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఇలా జరగటం దురదృష్టకరమని అన్నారు. గోల్డెన్ అవర్ సమయంలో ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి గుండెపోటు వచ్చిన సమయంలో ఆ వ్యక్తికి సిపిఆర్ అందిస్తే ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని తెలిపారు.

విశాలాంధ్ర బుధవారం 15 అక్టోబరు । 2025

సీపీఆర్‌పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చని, దీనిపై ప్రతిఒక్కరికి అవగాహన అవసరమని ప్రకాష్ నగర్ డ్రైవర్స్ కాలనీ యూపీహెచ్‌సీ డాక్టర్ మానస అన్నారు. ప్రభుత్వం ఆదేశాలతో ఈ నెల 13 నుంచి 17 వరకు వారం రోజుల పాటు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంటీఎంసీ పరిధిలోని ప్రకాష్ నగర్ డ్రైవర్స్ కాలనీ యూపీహెచ్‌సీలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మానస మాట్లాడుతూ ప్రజా జీవితంలో అకస్మాత్తుగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడతారన్నారు. ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు వైద్య సహాయం అందేలోపు ఛాతీని 30 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇవ్వడం(30:2 రేషియో) ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అనంత ప్రకాష్, సీనియర్ సీఎఫ్ఎం డాక్టర్ విగ్నేష్, జూనియర్ సీఎఫ్ఎం నర్సింగ్ ఆఫీసర్ రవి, డాక్టర్ వివేక్, విక్రమ్, కృష్ణ, నిడమర్రు యూపీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పి.హర్షవర్ధన్, సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, ఉర్దూ స్కూల్ ఇంచార్జ్ హెచ్ఎం షాజీర్, సమియుల్లా తదితరులు పాల్గొన్నారు.

బహుళ జాతి ఔషధ సంస్థల్లో ఉపాధి పొందిన హిందూ ఫార్మసి విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక హిందూ ఫార్మసి కళాశాలలో ఎం.ఫార్మసి చదివిన విద్యార్థులు బహుళ జాతి ఔషధ సంస్థల్లో ఉపాధి ఉందినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉపాధి పొందిన విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంవీ నాగభూషణం మాట్లాడుతూ 2022లో తమ కళాశాలలో ఎం.ఫార్మసి చదివిన వై.లక్ష్మిప్రియ ప్రస్తుతం ప్రముఖ ఔషధ సంస్థ అయిన ఇలి-లిల్లిలో రెగ్యులేటరీ విభాగంలో రెగ్యులేటరీ అసోసియేట్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. లంకపల్లి మెర్సి ఇవాంజలిన్ ఫ్రాన్స్ దేశంలోని ప్యారిస్ నగరంలో రెస్యు, బయోటెక్నాలజీ సంస్థలో రెగ్యులేటరీ అసోసియేట్‌గా ఉపాధి పొందారన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావు, అధ్యాపకులు ఉపాధి పొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఔషధ సంస్థలో ఉపాధి పొందిన లక్ష్మిప్రియ మాట్లాడుతూ తమ కళాశాలలో ఫార్మసి క్లాసులతో పాటు ఏర్పాటు చేసిన సెమినార్స్, గెస్ట్ లెక్చర్స్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ కార్యక్రమాల ద్వారా తమ నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కలిగిందన్నారు.

గౌతమ బుద్ధ రోడ్డుపై ఆక్రమణల తొలగింపు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న గౌతమ బుద్ధ రోడ్డుపై సిటీ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఆక్రమణల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. ప్రధానంగా రోడ్డుకు ఇరువైపులా మార్జిన్లు దాటి ఏర్పాటైన బోర్డులను తొలగించారు. మార్జిన్లకు వెలుపల మాత్రమే వీటిని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఈ క్రమంలో మందాకిని బార్ ఎదుట ఓ హెయిర్ దర్బార్ దుకాణ నిర్వాహకులు మున్సిపల్ సిబ్బందిపై వాగ్వివాదానికి దిగారు. రోడ్డు మార్జిన్లు వెలుపల ఉన్న బోర్డులను తీసేందుకు వీల్లేదు అంటూ వాదనకు దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్ ఘటనా స్థలానికి చేరుకొని వివాదాన్ని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో రెండు సార్లు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని గౌతమ బుద్ధ రోడ్డుకు ఇరువైపులా ఆర్ అండ్ బీ బంగ్లా నుంచి ఎన్నారై వైద్యశాల వరకు మార్జిన్లు దాటి ఉన్న ఆక్రమణలను తొలగిస్తున్నట్లు ట్రాఫిక్ ఇబ్బందుల పరిష్కార చర్యల్లో భాగంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

డీఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్ ఉండాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరంలో ప్రతి కమర్షియల్ సంస్థకు డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్ ఉండాలని, రోడ్లు, డ్రైన్లపై ఉన్న ఆక్రమణలకు లైసెన్స్ లు జారీ చేయవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సామవేశ మందిరంలో ప్రజారోగ్య విభాగ అధికారులు, కార్యదర్శులతో ట్రేడ్ లైసెన్స్ లు, పారిశుధ్య పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ సచివాలయాల వారీగా డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్సు ఉండాల్సిన సంఖ్య కన్నా చాలా తక్కువగా ఉన్నాయని, శానిటరీ డివిజన్ల వారీగా ఇన్స్పెక్టర్లు ప్రస్తుతం ఉన్న ట్రేడ్ లైసెన్స్ లు, రెన్యువల్ చేసుకున్నవి, నూతనంగా తీసుకోవాల్సి ఉన్నవాటికి ఇవ్వడం, ఫీజుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్కడైనా ట్రేడ్ లైసెన్స్ లేకుండా, ఫీజులు చెల్లించకుండా కమర్షియల్ సంస్థలు ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, శానిటరీ సూపర్వైజర్లు ఆయుబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై బొల్లా అనుచిత వ్యాఖ్యలు..

విశాలాంధ్ర-వినుకొండ: ఆడవాళ్లంతా తాగుబోతులు అంటూ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు, బీజేపీ మహిళా మోర్చా నాయకులు, మహిళా సంఘాలు కన్నెర్రజేశారు. ఈ మేరకు బొల్లా బ్రహ్మనాయుడుపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వినుకొండ స్తూపం సెంటర్ లో మానవహారంగా ఏర్పడి తెలుగు మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. బొల్లా బ్రహ్మనాయుడు ఫ్లెక్సీకి చెప్పుల దండ వేశారు. అనంతరం స్తూపం సెంటర్ నుంచి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. బొల్లా బ్రహ్మనాయుడుకు

మహిళల నిరసన

వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి పెద్దఎత్తున నినదించారు. మహిళల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బొల్లాను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ కు తెలుగు మహిళలు, మహిళా సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. అవమానకరంగా మాట్లాడి మహిళా లోకం కన్నీరు పెట్టేలా చేసిన బొల్లా బహిరంగ క్షమాపణ చెప్పాలని, అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ షకీలా, తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు, బీజేపీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

సీసీఐ ద్వారా పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో రైతులకు ఇబ్బంది లేకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. మంగళవారం వట్టిచెరుకూరు మండలం కూర్నూతల గ్రామంలో సిసిఐ పత్తి కొనుగోలుకు నోటిఫై చేసిన గాయత్రి కాటన్ ప్రెస్సింగ్ మిల్లు వద్ద పత్తి కొనుగోలు సన్నద్ధత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మిల్లు సమీపంలో సాగులో ఉన్న పత్తి పంటను, పరిశీలించి, పంట పరిస్థితిని, సాగు ఖర్చులు, దిగుబడి తదితర వివరాలను రైతుల ద్వారా తెలుసుకున్నారు. పత్తి పంట సాగు వివరాలను రైతులు జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తూ రెండు, మూడు వారాల్లో పత్తి మొదటి కోతకు సిద్ధమవుతుందని, దిగుబడిని బట్టి మూడు నాలుగు కోతలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల పత్తి దిగుబడి కొంత తగ్గే అవకాశం ఉందని, ఎకరాకు సాగు ఖర్చులు రూ.50 వేల వరకు అవుతున్నాయని తెలిపారు. కోస్తా ఆంధ్రాలో వాతావరణ పరిస్థితుల వలన తేమ శాతం ఎక్కువగా ఉంటుందని సీసీఐ పత్తి కొనుగోలుకు నిర్దేశించిన 6.5శాతం తేమను 15శాతం కు పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం గాయత్రి కాటన్ ప్రెస్సింగ్ మిల్లులో జిన్నింగ్ మిషన్ల ద్వారా పత్తి నుంచి దూదిని తీసే ప్రక్రియను, ప్రెస్సింగ్ యూనిట్ ద్వారా దూదిని బేళ్ళుగా కట్టే విధానంను పరిశీలించారు. సీసీఐ ద్వారా ప్రతి కొనుగోలుకు సంబంధించి సన్నద్ధత ఏర్పాట్లు గురించి వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, కాటన్ మిల్లుల నిర్వాహకులతో చర్చించి సూచనలు అందించారు. ఈ సందర్భంగా కాటన్ మిల్లుల నిర్వాహకులు మాట్లాడుతూ జిన్నింగ్ మిల్లులకు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, తెలంగాణ నుంచి తీసుకువచ్చే పత్తికి మార్కెట్ సెస్ రాయితీ ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, తహసిల్దారు క్షమారాణి, కాటన్ మిల్లు నిర్వాహకులు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో ఆటలాడిన మీరా..

కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడేది

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తమ ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో నాసిరకం మందు అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన మీరు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత లేదని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు లాడ్జి సెంటర్‌లో ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనంతా మద్యాంధ్ర పాలనగా కొనసాగిందని ఆరోపించారు. మద్యాన్ని ప్రభుత్వమే అమ్మే పాలసీని వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఈ పాలసీని అడ్డుపెట్టుకుని నాసిరకం మధ్యాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ అమ్మి ప్రజల ఆరోగ్యంతో చలగాటమాడిన విషయం రాష్ట్ర ప్రజలందరూ గమనించారని హితవుపలికారు. నాసిరకం మద్యం కూటమి ప్రభుత్వం అమ్ముతుందని వైసీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేసిన విషయాన్ని రాష్ట్ర ప్రజానీకం చూసి నవ్వుకన్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజానీకం ఈ కార్యక్రమాన్ని చూసి దొంగలే దొంగ అని అరిచినట్టుగా ఉందని భావించారని, గత వైసీపీ ప్రభుత్వంలో వాళ్లకు నచ్చిన విధంగా మద్యం తయారు చేసి రాష్ట్రంలో అమ్మారని, దాని ద్వారా వేలకోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. వేల కోట్ల రూపాయలు స్కాంకు సంబంధించిన ప్రతి ఒక్కరూ అరెస్టు అవుతున్నారని, ఇప్పటికే కొంతమంది అరెస్ట్ అయ్యారని, ఇంకొంతమంది అరెస్ట్ అవ్వాల్సి ఉందన్నారు. ఒక స్కాం జరిగితే ఆ స్కాంపై విచారణ జరపాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందని, దానిని కూడా వైసీపీ నాయకులు కక్షపూరిత చర్యలను చెప్పటం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో చేస్తూ కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్ర ముఖ్యమమంత్రి చంద్రబాబు , జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, అవి చూసి ఓర్చుకోలేని వైసీపీ నాయకులు వారికి తెలిసిన పద్ధతిలో కూటమి ప్రభుత్వంపై బురదజల్లే కుటిల యత్నాలు చేస్తున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, జనసేన నాయకులు పాపాబత్తిన లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.